జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
గురువారం 8-1-2026 పేజీలు : 12



# జనశక్తి కార్యకలాపాల పేరిట బెదిరింపు

6 లో..

**ఒక ముఠాగా ఏర్పడి బెదిరింపులకు పాల్పడలనుకున్న నలుగురు వ్యక్తుల అరెస్ట్**

**వారి వద్ద 9ఎంఎం పిస్టల్,05 రౌండ్స్ స్వాధీనం**

రాజన్న సిరిసిల్ల ప్రతినిధి జనవరి 7 (ప్రజా జ్యోతి)ః రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన తోకల శ్రీకాంత్, దాసరి తిరుపతి, పయ్యలపు గోవర్ధన్ ,జగిత్యాల జిల్లాకు చెందిన మంజరి సురేందర్, అనే నలుగురు వ్యక్తులు ముఠాగా ఏర్పడి జనశక్తి కార్యకలాపాల పేరుతో బెదిరింపులకు గురి చేయడం,డబ్బు వసూలు చేయడం,భూ వివాదాలలో జోక్యం చేసుకోవడం లాంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలలో పాల్గొనడానికి ప్రయత్నిస్తున్నరన్న నమ్మదగిన సమాచారం మేరకు తంగళ్లపల్లి గ్రామ శివారులో వాహనాల తనిఖీ చేస్తుండగా అనుమానాస్పదంగా కనిపించిన వీరిని అపి తనిఖీ చేయగా వీరి వద్ద ఒక్కటి 9 ఎం ఎం పిస్తోల్ 05 రౌండ్స్ ఉండగా వాటిని స్వాధీన పర్చుకొని నలుగురు

7 లో..



## మహిళలు ఆత్మవిశ్వాసంతో ముందుకెళ్లాలి

**కలెక్టర్ పమేలా సత్పతి**

మహిళలు తమ ఆత్మ గౌరవం కాపాడుకుంటూ అన్ని రంగాల్లో ఆత్మవిశ్వాసంతో ముందుకెళ్లాలని కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. బుధవారం కరీంనగర్ కళాభారతిలో డెమోక్రటిక్ సంఘ ఆధ్వర్యంలో జిల్లాలోని పలువురు మహిళా వార్డు సభ్యులకు సన్మానం నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథులుగా కలెక్టర్, డెమొక్రటిక్ సంఘ కో ఫౌండర్, సినీనటి రెజీనా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సుమారు 10 ఏళ్లుగా రాష్ట్రంలో పనిచేస్తున్నానని.. మహిళా పాలకులు ఉన్నచోట ప్రజా సమస్యలు తగ్గుముఖం పడుతున్నట్లు పేర్కొన్నారు.ఫౌండేషన్ సాయంతో మహిళలు ఎన్నికల్లో పోటీ చేసే విజయం సాధించడం అభినందనీయమని.. భవిష్యత్తులో మరిన్ని ఆకాంక్షలు ఉన్నత లక్ష్యలతో ముందుకు సాగాలని సూచించారు. అందరితో గౌరవంగా మెలుగుతూ ప్రజల కోసం కష్టపడి పనిచేస్తే మంచి పేరు దనంతట అదే వస్తుందని వివరించారు.తమ్ముడు, భర్త, తండ్రి, కుమారుడు చెప్పినట్లు చేయకుండా ప్రజలకు ఉపయోగపడే పనులు చేయాలని మహిళా వార్డు సభ్యులకు సూచించారు.

మిగతా 3లో...



## మా కాంగ్రెస్ పార్టీ గెలుపును ఎవరు ఆపలేరు

- సిరిసిల్ల ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి
- కాంగ్రెస్ పార్టీలో పలువురు చేరిక

ఎల్లారెడ్డిపేట జనవరి 7 ప్రజా జ్యోతి : ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సిరిసిల్ల కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో వివిధ గ్రామాలకు చెందిన పార్టీ నాయకులు

7 లో..

## చిల్డ్రన్ హోం నిర్మాణ పనుల్లో వేగం పెంచాలి

- ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్
- వృద్ధుల ఆశ్రమం సందర్శన, పండ్ల పంపిణీ

తంగళ్ళపల్లి, జనవరి 7 (ప్రజా జ్యోతి): చిల్డ్రన్ హోం భవన నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. తంగళ్ళపల్లి మండలం మండేపల్లి పరిధిలో టీజీఈడబ్ల్యూఐడీసీ ఆద్వర్యంలో నిర్మిస్తున్న చిల్డ్రన్ హోం నిర్మాణ పనులను ఇంచార్జి కలెక్టర్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా భవన నిర్మాణ ప్లాన్, పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. పనుల్లో వేగం పెంచాలని, నిర్ణీత గడువులోగా పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలని ఇంచార్జి కలెక్టర్ ఆదేశించారు.



7 లో..

# అక్రమ ఇసుక తరలింపుపై పోలీసుల ఉక్కుపాదం

## - 200 ఇసుక బస్తాలతో బొలెరో వాహనం సీజ్ - ఎస్సై చంద్రకుమార్

**సుల్తానాబాద్ జనవరి 7 (ప్రజాజ్యోతి):** అక్రమ ఇసుక రవాణాపై పోలీసులు కొరడా ఝుళిపిస్తున్నారు. తెల్లవారు జామున సుల్తానాబాద్ పట్టణ పరిధిలో ఎస్సై చంద్రకుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన వాహన తనిఖీల్లో కదంబపూర్ మానేరు ప్రాంతం నుంచి మెట్‌పల్లికి అక్రమంగా ఇసుక తరలిస్తున్న మహేంద్ర బొలెరో వాహనాన్ని పోలీసులు పట్టుకున్నారు.వాహనాన్ని పరిశీలించగా, అనుమతులు లేకుండా తరలిస్తున్న 200 ఇసుక బస్తాలు గుర్తించారు. ఈ ఘటనలో వాహన



యజమాని సయ్యద్ వలి మస్తాన్ తో పాటు అతని సహాయకుడు షేక్ హైదర్పై కేసు నమోదు చేసి, బొలెరో వాహనంతో పాటు ఇసుక బస్తాలను స్వాధీనం చేసుకున్నారు.అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేస్తే ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని ఎస్సై చంద్రకుమార్ హెచ్చరించారు. అక్రమ ఇసుక రవాణాను అరికట్టేందుకు పట్రోలింగ్, తనిఖీలు మరింత ఉధృతం చేస్తామని తెలిపారు.

# ఐత రాజ్‌పల్లిలో అంగన్వాడీ కేంద్రంలో అన్నప్రాసన అక్షరాభ్యాసం

**సుల్తానాబాద్, జనవరి 7:( ప్రజా జ్యోతి):** సుల్తానాబాద్ మండలం ఐత రాజ్‌పల్లి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రం 2లో శుక్రవారం అన్నప్రాసన, అక్షరాభ్యాసం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 6 నెలల నుంచి 3 సంవత్సరాల లోపు వయస్సు గల చిన్నారులకు బాలామృతం, కోడిగుడ్లను పంపిణీ చేయడంతో పాటు అక్షరాభ్యాసం చేయించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గ్రామ సర్పంచ్ దీకొండ భూమేష్ కుమార్ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులకు అందుతున్న సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. చదువు సంధ్యలతో పాటు పిల్లలు, గర్భిణీలు, బాలింతల ఆరోగ్య పరిరక్షణకు అందిస్తున్న



పౌష్టికాహార సేవలు ఎంతో ప్రయోజనకరంగా ఉన్నాయని తెలిపారు. భవిష్యత్తు తరాలకు అంగన్వాడీలు బలమైన పునాది వేస్తున్నాయని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ దాసరి మధుసూదన్ రెడ్డి, ఏఎన్ఎం షబానా, ఆశ వర్కర్లు భూలక్ష్మ, ప్రమీల, స్వరూప పాల్గొన్నారు. అలాగే వార్డు సభ్యులు పున్నం రజితరాజు, గుడాల మారుతి, న్యాతరి అరవింద్, ఎర్రం రమణారెడ్డి, దాసరి రమ్య హాజరయ్యారు. అంగన్వాడీ టీచర్లు మాధవి, శ్రీలత, ఆయా రజిత, సీఏలు రజినీ, నవ్యలతో పాటు పిల్లల తల్లులు, గ్రామ ప్రజలు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య హైస్కూల్ గ్లోబల్ ఎడ్జ్ క్యాంపస్‌లో ముందస్తు సంక్రాంతి సంబరాలు

**గోదావరిఖని టౌన్ 9 (ప్రజా జ్యోతి):** గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలోని స్థానిక సంజయ్ గాంధీనగర్ లో గల శ్రీ చైతన్య హై స్కూల్ గ్లోబల్ ఎడ్జ్ క్యాంపస్ లో ముందస్తుగా సంక్రాంతి సంబరాల వేడుకలను ముగ్గుల పోటీలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్ సతీమణి మనాలి ఠాగూర్ ముఖ్య అతిథులుగా విచ్చేసి పండగ యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వారు మాట్లాడుతూ సంక్రాంతి అంటే కేవలం పండగ మాత్రమే కాదని ప్రేమానురాగాలను, అనుబంధాలను బలపరిచే పర్వదినమని, మన భారతదేశం విభిన్న సంస్కృతులకు సాంప్రదాయాలకు పుట్టినిల్లు కాబట్టి వాటిని నేటి తరాలకు అందించటానికి పాఠశాల యాజమాన్యం ఇలాంటి కార్యక్రమాలను ఏర్పాటు చేసినందుకు హర్షం వ్యక్తం చేశారు. తదనంతరం పాఠశాల చైర్మన్ జోజి రెడ్డి డైరెక్టర్ అమిత్ రెడ్డి మాట్లాడుతూ, ఈ సంక్రాంతి పర్వదినం యొక్క ప్రాముఖ్యతను గురించి విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. అనంతరం ముగ్గుల



పోటీలను నిర్వహించి, బహుమతులను ప్రదానం చేశారు. పాఠశాల ప్రాంగణమంతా భోగి మంటలు, రంగవల్లులు, పతంగుల ఎగురవేయడం, వివిధ నృత్య ప్రదర్శనలతో, రకరకాల కార్యక్రమాలతో మారుమ్రోగిపోయింది. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ రవి వర్మ , అకాడమిక్ కోఆర్డినేటర్ శ్రావణి, ఏవో సందీప్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# "మంత్రిని" కలిసిన ఎల్లారెడ్డిపేట గౌడ సంఘం సభ్యులు

## ఎల్లమ్మ ఆలయానికి సహకరించండి

**ఎల్లారెడ్డిపేట జనవరి 7( ప్రజా జ్యోతి) :** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన గౌడ సంఘం సభ్యులు బుధవారం మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ను మినిస్టర్ క్వాటర్స్ లో మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో ఎంతో మహిమ కలిగిన అతి పురాతనమైన ఎల్లమ్మ ఆలయాన్ని జీర్ణోద్ధరణ కింద పునరుద్ధరిస్తున్నామని నూతన ఆలయాన్ని రాతి కట్టడంతో నిర్మించడం జరుగుతుందని మంత్రిగా తమ వంతు సహకారం అందించాలని దేవాలయానికి చుట్టూ కాంపౌండ్ వాల్ రీడింగ్ రూమ్ సీసీ రోడ్డు నిర్మాణానికి



దేవాదాయ శాఖ తరపున నిధులు మంజూరు చేయించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ను ఎల్లారెడ్డిపేట గౌడ సంఘం సభ్యులు విజ్ఞప్తి చేశారు మంత్రి తప్పకుండా మంజూరు కి కృషి చేస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు గంటా రమేష్ గౌడ్ చింతకింది బాలకిషన్ గౌడ్ బుచ్చిలింగం సంతోష్ గౌడ్ శ్రీనివాస గౌడ్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కృష్ణవేణి స్కూల్లో ముందస్తు సంక్రాంతి వేడుకలు

**వేములవాడ జనవరి, 7: ప్రజాజ్యోతి.** సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని వేములవాడ పట్టణంలోని



కృష్ణవేణి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ మెయిన్ బ్రాంచ్‌లో ముందస్తు వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సాంప్రదాయ దుస్తులు ధరించి సంక్రాంతి పండుగ విశిష్టతను కళ్లకు కట్టినట్టుగా ప్రదర్శించారు.ఈ కార్యక్రమానికి పాఠశాల డైరెక్టర్ సన్నిధి వెంకట కృష్ణ ముఖ్య అతిథిగా హాజరై, విద్యార్థులు భోగభాగ్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు.వేడుకల్లో భాగంగా చిన్నారులు పండుగ సంప్రదాయాలను ప్రదర్శించగా, పెద్ద తరగతి విద్యార్థులు రంగోలి పోటీల్లో పాల్గొన్నారు. అలాగే బాలురు కైట్ ఫెస్ట్‌లో ఉత్సాహంగా పాల్గొని అందరినీ ఆకట్టుకున్నారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినందుకు డైరెక్టర్ సంతోషం వ్యక్తం చేశారు.

# ఎల్లారెడ్డిపేట మాజీ వైస్ ఎంపీపీ తెలంగాణజాగృతిలో చేరిక

## కల్వకుంట్ల కవిత సమక్షంలో ,వరద సతీష్ ఆధ్వర్యంలో కండువా కప్పుకున్న ఎల్లారెడ్డిపేట నాయకులు

**ఎల్లారెడ్డిపేట జనవరి 7 (ప్రజా జ్యోతి ):** ఎల్లారెడ్డిపేట మండలంలోని



పలువురు కార్యకర్తలు తెలంగాణ జాగృతి రాష్ట్ర అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత వరద సతీష్ సమక్షంలో కండవకప్పుకుని పార్టీలో చేరారు .అందులో బిఆర్ఎస్ మాజీ వైస్ ఎంపీపీ కదిరే భాస్కర్ గౌడ్ బిఆర్ఎస్ కల్చర్ విభాగం నాయకుడు పొందుర్తి ఉమేష్ తిమ్మాపూర్ చెందిన బి ఆర్ ఎస్ కార్యకర్త అల్లే శంకర్ పలువురు కార్యకర్తలు తెలంగాణ జాగృతి లో చేరినట్టు కల్వకుంట్ల కవిత తెలియజేశారు.

# బొప్పాపూర్‌లో దొంగలు

# బాబోయ్ దొంగలు..

## పనిచేయని సీసీ కెమెరాలు

**ఎల్లారెడ్డిపేట జనవరి 7 (ప్రజా జ్యోతి):** ఎల్లారెడ్డిపేట మండలంలోని



రాచర్ల బొప్పాపూర్ గ్రామాల్లో మంగళవారం రాత్రి మూడు ఇండ్లల్లో దొంగతనాలు జరిగాయి. రేండ్ల సంతోష్ తన ఇంటి ముందు పార్క్ చేసిన పల్సర్ బైక్ ఉదయం లేచే సరికి ఇంటి ముందర కనిపించకపోయేసరికి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు . రాములు ఎల్లవ్వ రాములు అనారోగ్యంతో ఉండగా తన కూతురు ఇంటికి ఉంటున్నాడు ఉదయము తన ఇంటి వద్దకు వచ్చి చూడు చూసేసరికి చాలా పగలగొట్టి ఉండడంతో ఇంట్లో వెళ్లి చూడగా తాను దాచుకున్న 4000 రూపాయలు 6 తులాల వెండి మట్టెలు దొంగలు దోచుకెళ్లారని పోలీసులకు ఫిర్యాదు చేసింది .వంగ వజ్రవ్వగ్రామంలో తన కొడుకు వద్ద బస చేసింది ఇంట్లో తాళం పగలగొట్టి మల్లన్న దేవుని పుస్తె మట్టలు ,కోరే మీసాలా పట్టీలు బొట్టు బిళ్ళ పరుసు దాసుకున్న పదివేల రూపాయలు దొంగలు ఎత్తుకెళ్లారని బాధితురాలు తెలిపింది. గ్రామంలో ఒకేరోజు మూడు ఇండ్లలో దొంగతనాలు జరిగినాయి. సీసీ కెమెరాలు పనిచేయకపోవడం వాటిని రిపేరు చేయించాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు .సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని క్లూస్ టీం వేలిముద్రలు సేకరించిన ఎల్లారెడ్డిపేట ఎస్సై రాహుల్ రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

## మహిళలు ఆత్మవిశ్వాసంతో ముందుకెళ్లాలి

**కలెక్టర్ పమేలా సత్పతి**




మహిళలు తమ ఆత్మ గౌరవం కాపాడుకుంటూ అన్ని రంగాల్లో ఆత్మవిశ్వాసంతో ముందుకెళ్లాలని కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. బుధవారం కరీంనగర్ కళాభారతిలో డెమొక్రటిక్ సంఘ ఆధ్వర్యంలో జిల్లాలోని పలువురు మహిళా వార్డు సభ్యులకు సన్మానం నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథులుగా కలెక్టర్, డెమొక్రటిక్ సంఘ కో ఫౌండర్, సినీనటి రెజీనా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సుమారు 10 ఏళ్లుగా రాష్ట్రంలో పనిచేస్తున్నానని.. మహిళా పాలకులు ఉన్నచోట ప్రజా సమస్యలు తగ్గుముఖం పడుతున్నట్లు పేర్కొన్నారు.ఫౌండేషన్ సాయంతో మహిళలు ఎన్నికల్లో పోటీ చేసే విజయం సాధించడం అభినందనీయమని.. భవిష్యత్తులో మరిన్ని ఆకాంక్షలు ఉన్నత లక్ష్యలతో ముందుకు సాగాలని సూచించారు. అందరితో గౌరవంగా మెలుగుతూ ప్రజల కోసం కష్టపడి పనిచేస్తే మంచి పేరు దనంతట అదే వస్తుందని వివరించారు.తమ్ముడు, భర్త, తండ్రి, కుమారుడు చెప్పినట్లు చేయకుండా ప్రజలకు ఉపయోగపడే పనులు చేయాలని మహిళా వార్డు సభ్యులకు సూచించారు. సినీ హీరోయిన్, డెమొక్రటిక్ సంఘ కోఫౌండర్ రెజీనా కసాండ్రా మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత మహిళల్లో అసాధారణ శక్తి ఉంటుందని.. సద్వినియోగం చేసుకుంటే ఉన్నత శిఖరాలు అధిరోహిస్తారని పేర్కొన్నారు. ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంతాలకు వెళ్లి మహిళల ఆలోచనలు విన్నట్లు వివరించారు.గ్రామీణ ప్రాంత మహిళల్లో నాయకత్వ లక్షణాలు పెంపొందించడం ఈ ఫౌండేషన్ ముఖ్య ఉద్దేశం. ఈసారి పంచాయతీ ఎన్నికల్లో 25 మంది మహిళలకు ప్రోత్సాహం అందించగా.. 18 మంది నామినేషన్ దాఖలు చేశారని.. ఇందులో 11 మంది మహిళలు వార్డు సభ్యులుగా ఎన్నికైనట్లు ఫౌండేషన్ సభ్యులు వివరించారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో యూరియా కొరత లేదు

**ఇప్పటిదాకా 12 వేల మెట్రిక్ టన్నులు పంపిణీ చేసాము**

**వ్యవసాయ అధికారులను రైతులు సంప్రదించాలి**

**ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి జనవరి - 07 (ప్రజాజ్యోతి):** జిల్లాకు అవసరమైన సరిపడా యూరియా నిల్వలు ఉన్నాయని, కొరత లేదని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు.ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో ప్రస్తుతం 2వేల మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని తెలిపారు. ఇప్పటివరకు జిల్లాకి 21 వేల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం కాగా, ఇప్పటి దాకా 12 వేల మెట్రిక్ టన్నులు రైతులకు పంపిణీ చేశామని తెలిపారు. మరో రెండు వేల మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని వెల్లడించారు.అవసరాన్ని యూరియా సరఫరా కూడా క్రమం తప్పకుండా అందుతుందని స్పష్టం చేశారు యూరియా పంపిణీపై సంబంధిత అధికారులు, వ్యవసాయ శాఖ సిబ్బంది నిరంతరం పర్యవేక్షణ చేపడుతున్నారని తెలిపారు.కృత్రిమ కొరత సృష్టించడం, అధిక ధరలకు విక్రయించడం వంటి అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులు ఎవరైనా యూరియా సరఫరాలో సమస్యలు ఎదుర్కొంటే సమీప వ్యవసాయ అధికారులను సంప్రదించాలని సూచించారు. అవసరానికి మించి యూరియా కొనుగోలు చేయకుండా, శాస్త్రీయ పద్ధతిలో వినియోగించాలని రైతులను ఇంచార్జి కలెక్టర్ కోరారు. కొందరు సోషల్, ఇతర మాధ్యమాల్లో ప్రచారం చేస్తున్న అసత్య ప్రచారాలు నమ్మవద్దని సూచించారు. పంటల సాగుకు అనుగుణంగా ఎరువులు అందుబాటులో ఉంటాయని వెల్లడించారు.

## పరీక్షలలో విద్యార్థినులు మంచి ఫలితాలు సాధించాలి

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**- హీటర్ అందించిన కలెక్టర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన విద్యార్థినులు**

**- రంగంపల్లి లోని బీసీ బాలికల రెసిడెన్షియల్ పాఠశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి), జనవరి -07:-** రానున్న 10వ తరగతి, ఇంటర్ పరీక్షల్లో విద్యార్థినులు మంచి ఫలితాలు సాధించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రంగంపల్లి లోని బీసీ బాలికల రెసిడెన్షియల్ పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెరుగుతున్న చలి తీవ్రత నేపథ్యంలో విద్యార్థినుల కోసం ప్రత్యేకంగా అందించిన 5 వేల లీటర్ల సామర్థ్యం గల హీట్ పంప్ సరిగ్గా పని చేస్తుందా, పిల్లలకు ఉపయోగపడుతుందా అనే వివరాలను కలెక్టర్ తెలుసుకున్నారు. అర్ధ వార్షిక పరీక్షలు జరుగుతున్న నేపథ్యంలో ఎల్లా చదువుతున్నారు, పిల్లలకు స్టడీ అవర్స్ సరిగా జరుగుతున్నాయా వంటి వివరాలను ఆరా తీశారు. 10వ తరగతి , ఇంటర్ విద్యార్థినులు బాగా చదువుకోవాలని, ప్రతి ఒక్కరూ మంచి మార్కులతో పరీక్షలలో ఉత్తీర్ణత సాధించాలని కలెక్టర్ సూచించారు. పిల్లలకు ప్రభుత్వ ఆదేశాల ప్రకారం మంచి నాణ్యమైన ఆహారం అందించాలని, గురుకులం లోని వంటశాల ను పరిశీలించిన కలెక్టర్ కూరగాయలు పండ్లు, పాలు , సన్న



బియ్యం ఇతర పదార్థాలు సరిగ్గా సరఫరా అవుతున్నాయా వివరాలు తెలుసుకున్నారు. పిల్లలకు తాజా కూరగాయలు మాత్రమే ఆహారంలో వినియోగించాలని, స్టోర్ చేసిన ఆహారం పిల్లలకు అందించ వద్దని ఎప్పటికప్పుడు వేడివేడిగా అందించాలని కలెక్టర్ పేర్కొన్నారు. రెసిడెన్షియల్ పాఠశాలకు 5000 లీటర్ల హీటర్ అందించినందుకు విద్యార్థులు కలెక్టర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కేజీవీల్స్‌తో ట్రాక్టర్ పట్టివేత

**- ఎస్సై చంద్రకుమార్**

**సుల్తానాబాద్, జనవరి 7 (ప్రజా జ్యోతి):** సుల్తానాబాద్ మండలంలోని సుద్దాల గ్రామంలో కేజీవీల్స్ (కేజ్‌వీల్స్) అమర్చి రోడ్డుపై నడుపుతున్న ట్రాక్టర్‌ను ఎస్సై చంద్రకుమార్ పట్టుకున్నారు. గ్రామానికి చెందిన ఒజ్జ హరీష్‌కు సంబంధించిన ట్రాక్టర్‌గా పోలీసులు గుర్తించారు. రోడ్లపై కేజీవీల్స్‌తో ట్రాక్టర్లు నడపడం వల్ల రహదారులు తీవ్రంగా దెబ్బతింటున్నాయని, అలాగే ప్రమాదాలు జరిగే అవకాశాలు అధికంగా ఉన్నాయని ఎస్సై చంద్రకుమార్ తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా ఈ విధంగా ట్రాక్టర్లు నడిపితే ఉపేక్షించేది లేదని, జరిమానాలతో పాటు కఠిన చర్యలు



తీసుకుంటామని హెచ్చరించారు.రైతులు, ట్రాక్టర్ యజమానులు పోలీసు శాఖకు సహకరించి రోడ్డు భద్రతకు తోడ్పడాలని ఆయన కోరారు. పట్టుబడిన ట్రాక్టర్‌ను తదుపరి చర్యల నిమిత్తం సుల్తానాబాద్ తహసిల్దార్‌కు అప్పగించినట్లు ఎస్సై తెలిపారు.

## లూయిస్ బ్రెయిల్ ఆశయాలు నేటి సమాజానికి మార్గదర్శకం

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,,(ప్రజా జ్యోతి), జనవరి 7 :** దృష్టి లోపం గల దివ్యాంగులకు విద్య, ఉపాధి, స్వావలంబనకు దారి చూపిన లూయిస్ బ్రెయిల్ ఆశయాలు సమాజానికి ఆదర్శమని వక్తలు అన్నారు. జిల్లా సంక్షేమ కార్యాలయంలో లూయిస్ బ్రెయిల్ 217వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి వేణుగోపాల్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ, బ్రెయిల్ లిపి దృష్టి లోపం గలవారికి వెలుగునిచ్చిన గొప్ప ఆవిష్కరణ అని పేర్కొన్నారు. బ్రెయిల్ లిపి ద్వారా అనేక మంది విద్యా రంగంలో, ఉద్యోగాల్లో రాణిస్తూ సమాజంలో గౌరవప్రదమైన స్థానాన్ని సంపాదించుకుంటున్నారని తెలిపారు. ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమానికి అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.పెద్దపల్లి సీడీపీవో కవిత మాట్లాడుతూ, దృష్టి లోపం ఉన్నప్పటికీ ఆత్మవిశ్వాసం, కృషితో దివ్యాంగులు అసాధారణ విజయాలు సాధిస్తున్నారని అన్నారు. వారికి సమాజం నుంచి సహకారం, సమాన అవకాశాలు



కల్పించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా సూపరింటెండెంట్ రాజయ్య, ఫీల్డ్ రెస్పాండ్ ఆఫీసర్ స్వర్ణలత మాట్లాడుతూ, దివ్యాంగుల హక్కులు, సంక్షేమంపై అవగాహన పెంచాల్సిన అవసరం ఉందన్నారు. అంధ ఉద్యోగులు తమ అనుభవాలను పంచుకుంటూ, బ్రెయిల్ లిపి తమ జీవితాలను ఎలా మార్చిందో వివరించారు.

## ఇందిరమ్మ ఇండ్లను త్వరగా పూర్తి చేయాలి

**ఎంపీడీవో లక్ష్మీనారాయణ**

**తంగళ్ళపల్లి జనవరి 7 (ప్రజా జ్యోతి):** ఇందిరమ్మ ఇల్లు త్వరగా పూర్తి చేయాలని ఎంపీడీవో లక్ష్మీనారాయణ అన్నారు. తంగళ్ళపల్లి మండలంమండేపల్లి లో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లను బుధవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ మండేపల్లి 43



ఇండ్లు మంజూరు కాగా 20 ఇండ్లు స్లాబ్ నిర్మాణం అయ్యాయని, మిగిలినవి సైతం పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మీనారాయణ, సర్పంచ్ గాదగోని సాగర్, ఉప సర్పంచ్ సందీప్, వార్డు సభ్యులు ప్రభుదాస్ ఉన్నారు.

# 60 దుప్పట్లు చిల్డ్రన్ హోమ్ పిల్లలకు పంపిణీ

## జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), జనవరి-07:-** 60 దుప్పట్లు చిల్డ్రన్ హోమ్ పిల్లలకు పంపిణీ చేసేందుకు సెర్ఫ్ ఉద్యోగులు అందించారని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ను చాంబర్ లో సెర్ఫ్ ఉద్యోగుల సంక్షమ సంఘం ప్రతినిధులు కలిసి దుప్పట్లు అందించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, నూతన సంవత్సర సందర్భంగా జిల్లాలోని చిల్డ్రన్ హోమ్ లో ఉన్న 60 మంది అనాథ పిల్లలకు గ్రామీణ అభివృద్ధి అధికారి ఆధ్వర్యంలో సెల్ఫ్ ఉద్యోగుల సంఘం ప్రతినిధులు దుప్పట్లో కొనుగోలు చేసి అందించడం చాలా అభినందనీయమని కలెక్టర్ ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కాళిందిని, సెల్ఫ్ ఐపి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు గుర్రం రమేష్, హరిబాబు, కృష్ణ , సుమన్ తదితరులు పాల్గొన్నారు.



# అమ్మకు అక్షరమాలపై అవగాహన సదస్సు



**జమ్మికుంట, జనవరి07( ప్రజాజ్యోతి ):** అమ్మకు అక్షరమాల పై ఆర్పీలకు, ఓబీలకు జమ్మికుంట పాత మున్సిపల్ కార్యాలయంలో మెప్మా ఆధ్వర్యంలో బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పట్టణాల్లో అక్షరాస్యత పెంచడానికి రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, మెప్మా టిఎంసి మల్లీశ్వరి అవగాహన కల్పించమని అన్నారు. విజ్ఞానం, వివేకం తెలుసుకోవాలని, నవసమాజ స్థాపనకు భాగస్వామ్యం కావాలని వారు కోరారు.. మహిళలు చదువుకుంటేనే ప్రతి ఇల్లు చదువుకుంటుందన్నారు.అక్షరాస్యత, ప్రాథమిక విద్య ప్రతి వ్యక్తి జీవితంలో అత్యనత కీలకమైనవి, ఇవి ఉంటేనే నేటి ఆధునిక సమాజంలో మనిషి మనుగడ సుఖంగా సాగుతుందన్నారు. వివిధ కారణాల వల్ల 15 సంవత్సరాలు, ఆ పైబడిన చదువుకొని వయోజనులందరూ ఈ కార్యక్రమం ద్వారా అక్షరాస్యతతో పాటు, కీలకమైన జీవన నైపుణ్యాలు నేర్చుకుంటారన్నారు. చదువు నేర్చుకున్న వారికి సర్టిఫిట్ ఇవ్వబడుతుందన్నారు. తద్వారా పై చదువుకు కొనసాగించవచ్చన్నారు. వయస్సు దాటిపోయింది ఇప్పుడు చదువు వస్తుందా... ఇప్పుడు అవసరమా .. అనుకొనే వయోజనులలో ఏ వయసులోనైనా చదువు వస్తుందన్నారు. ఇది మనమే వారికి చెప్పే విధానంలోనే ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సి.ఎల్.అర్పిలు జ్యోతి, మంజుల, అర్పిలు, ఓబీలు పలువురు పాల్గొన్నారు.

# జనవరి 13న జాబ్ మేళా నిర్వహణ

## నిరుద్యోగ యువతకు 90 ఉద్యోగ అవకాశాలు- జిల్లా ఉపాధి అధికారి ఎం. రాజశేఖర్

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి), జనవరి 7 :** పెద్దపల్లి జిల్లాలోని నిరుద్యోగ యువతీఉయువకులకు ఉద్యోగావకాశాలు కల్పించే ఉద్దేశంతో వివి మోటార్స్ ప్రైవేట్ లిమిటెడ్, హైదరాబాద్ సంస్థ ఆధ్వర్యంలో జనవరి 13న జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి ఎం. రాజశేఖర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.హైదరాబాద్‌లోని వివి మోటార్స్ సంస్థలో మొత్తం 90 ఖాళీల భర్తీ కోసం ఈ ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎస్సెస్సీ, ఇంటర్, డిగ్రీ అర్హతలు కలిగిన అభ్యర్థులకు ఎలక్ట్రిక్ వెహికల్స్‌కు సంబంధించిన విభాగంలో హైదరాబాద్‌లో ఉచిత శిక్షణ అందించడంతో పాటు, శిక్షణ అనంతరం ఉద్యోగాలు కల్పించనున్నట్లు పేర్కొన్నారు.మహీంద్రా కమర్షియల్ ఢ ట్రాక్టర్స్, మహీంద్రా ప్యాసింజర్ వెహికల్స్, ఆడి ప్రైమరీ కార్స్, జాన్ డీర్ ట్రాక్టర్స్, ఐచర్ ట్రక్స్, బజాజ్ మోటార్ సైకిల్స్, రాయల్ ఎన్ఫీల్డ్, బజాజ్ ఆటో, టివిఎమ్, నిస్సాన్ ప్యాసింజర్ వెహికల్స్, రెనాల్ట్ కార్స్ వంటి ప్రముఖ కంపెనీలలో ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని వివరించారు.అదేవిధంగా ఐటీఐ, డిప్లొమా, బీటెక్ అర్హతలు కలిగిన అభ్యర్థులకు నేరుగా ఉద్యోగాలు కల్పించనున్నట్లు తెలిపారు.ఎలక్ట్రిక్ వెహికల్ ఈవీ సర్వీస్ టెక్నీషియన్‌కు పదో తరగతి, ఐటీఐ, డిప్లొమా, ఇంటర్ అర్హతలు, ఆటోమోటివ్ సర్వీస్ అడ్వైజర్‌కు డిప్లొమా, బీటెక్, బీఈ అర్హతలు ఉండాలని చెప్పారు. ఆటోమోటివ్ సేల్స్ ఎగ్జిక్యూటివ్ పోస్టులకు ఇంటర్, డిప్లొమా, డిగ్రీ ఉత్తీర్ణులు అర్హులని తెలిపారు. ఎంపికైన వారికి ఉచిత భోజనం, వసతి సౌకర్యం కూడా కల్పించనున్నట్లు పేర్కొన్నారు.అభ్యర్థుల వయస్సు 18 నుండి 35 సంవత్సరాల లోపు ఉండాలని తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు జనవరి 13న ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు, తమ సర్టిఫికేట్ల జిరాక్స్‌లతో నూతన కలెక్టర్ కార్యాలయ సముదాయం, పెద్దపల్లి, మొదటి అంతస్తులోని రూమ్ నెంబర్ 233లో హాజరై పేరు నమోదు చేసుకోవాలని సూచించారు.మరిన్ని వివరాలకు 77299 92061, 92462 60743, 89853 36947, 81212 62441 నంబర్లను సంప్రదించాలని జిల్లా ఉపాధి అధికారి ఎం. రాజశేఖర్ తెలిపారు.

# శివరాత్రిలోగా జంక్షన్ అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

## ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

### రగుడు జంక్షన్ అభివృద్ధి పనుల పరిశీలన

**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి జనవరి - 07 (ప్రజాజ్యోతి):** రానున్న శివరాత్రిలోగా సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని రగుడు జంక్షన్ అభివృద్ధి పనులు పూర్తి చేయాలని మున్సిపల్ అధికారులను ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.రూ. 3 కోట్ల 10 లక్షలతో సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని రగుడు జంక్షన్ అభివృద్ధి పనులు కొనసాగుతుండగా, ఇంచార్జి కలెక్టర్ బుధవారం పరిశీలించారు. జంక్షన్ సుందరీకరణ, గ్రీనరీ, డివైడర్ల ఏర్పాటు, విద్యుత్ దీపాలు, హైమాస్ట్ లైట్ల పనులు కొనసాగిస్తున్నారు. ఆయా పనులను ఇంచార్జి కలెక్టర్ పరిశీలించారు. పనుల్లో వేగం పెంచాలని, రానున్న శివరాత్రి వేడుకలకు సిద్ధం చేసి అందుబాటులోకి తీసుకురావాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు.పరిశీలనలో మున్సిపల్ డీవైఈఈ వాణి, ఏఈ అధికారులు, సిబ్బంది ఉన్నారు.




# భూకబ్జాపై విచారణ

### - మోఖాపైకి వచ్చిన రెవెన్యూ అధికారులు

### -గ్రామస్తుల నుంచి ఆధారాల సేకరణ

**తిమ్మాపూర్ జనవరి 7 (ప్రజా జ్యోతి):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మన్నెంపల్లి గ్రామం లో ప్రభుత్వ భూమి ఆక్రమణ పై రెవెన్యూ అధికారులు బుధవారం విచారణ జరిపారు. గ్రామ సర్పంచ్ పొన్నం సునీతాఉఅనిల్‌గౌడ్ మూడు రోజుల క్రితం తహసీల్దార్‌ను కలిసి గ్రామంలో ఎకరం భూమి కబ్జాపై ఫిర్యాదు చేశారు. గ్రామంలోని సర్వే నంబర్ 6లో ప్రభుత్వ స్థలంలో అక్రమంగా నిర్మాణాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. స్పందించిన కలెక్టర్ విచారణ చేయాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. తిమ్మాపూర్ తహసీల్దార్ కర్ర శ్రీనివాస్ రెడ్డి మోఖాపై విచారణ చేశారు. వెంటనే భూమి కొలిచి హద్దులు ఏర్పాటు చేయాలని సర్వేయర్, ఆర్ ఐ ని ఆదేశించారు.విచారణ పూర్తి అయ్యే వరకు భూమి ని ఆనుకుని ఉన్న వారు ఎలాంటి కట్టడాలు చేపట్టవద్దని హెచ్చరించారు. గ్రామస్తుల నుంచి ఆధారాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ,ఉపసర్పంచ్, వార్డు సభ్యులు గ్రామ పెద్దలు పాల్గొన్నరు.



# ఎస్ఐని మర్యాద పూర్వకంగా కలసిన పద్మనగర్ నూతన పాలకవర్గం

**తంగళ్ళపల్లి జనవరి 7 (ప్రజా జ్యోతి):** తంగళ్ళపల్లి మండలం పద్మనగర్ గ్రామ నూతన పాలకవర్గం ఎస్ఐ ఉపేంద్ర చారి ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు. పద్మనగర్ గ్రామ సర్పంచ్ మోర నిర్మల నర్సప్ప,ఉపసర్పంచ్ వేముల శ్రీకాంత్,వార్డు సభ్యులు బెంద్రం పవన్ రెడ్డి,మచ్చ వంశీ,భీమనాతిని ప్రకాష్, గ్రామస్థులు బొద్దుల గణేష్,పంతం విజయ్,పిట్ట సాయి,ఒడ్నాల సాగర్ ఉన్నారు.



# వసతి గృహ విద్యార్థులకు 'సంక్రాంతి' పిండి వంటలు పంపిణీ

**ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ రాష్ట్ర కన్వీనర్ అంబటి జోజి రెడ్డి**



**కరీంనగర్ టౌన్ జనవరి 7 ప్రజా జ్యోతి:**
సొంత ఊరికి వెళ్లలేక, తల్లిదండ్రులకు దూరంగా ఉంటూ వసతి గృహాల్లో చదువుకుంటున్న విద్యార్థులకు పండుగ తీపిని అందించడం అభినందనీయమని పలువురు కొనియాడారు. కరీంనగర్ జిల్లా రామడుగు మండలం వెదిర గ్రామంలోని ప్రభుత్వ ఎస్సీ బాలుర వసతి గృహంలో సుమారు 100 మంది విద్యార్థులకు ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ రాష్ట్ర కన్వీనర్ అంబటి జోజి రెడ్డి పిండి వంటలను పంపిణీ చేశారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకుని విద్యార్థుల కోసం ప్రత్యేకంగా తయారు చేయించిన సకినాలు, గారెలను ఆయన స్వయంగా అందజేశారు. విద్యార్థులు పండుగ పూట ఇంటి జ్ఞాపకాలను మిస్ అవ్వకూడదనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టినట్లు ఆయన తెలిపారు. అలాగే ప్రశాంత్ భవన్ అనాథ ఆశ్రమంలో అనాథ పిల్లలకు పిండి వంటలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అంజన్ కుమార్, కార్యదర్శి మల్లికార్జున్, సంక్షేమ హాస్టల్ వార్డెన్ శ్రీనివాస్ వార్డ్ మెంబర్ శ్రీనివాస్ మరియు వసతి గృహ సిబ్బంది, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రంలో అక్షరభ్యాసం అన్న ప్రసన్న కార్యక్రమం

**చిన్నపిల్లలకు బాలామృతం మంచి ఔషధంగా ఉంటుంది**

**సర్పంచ్ కవిత కిషన్ రెడ్డి**

**ముత్తారం జనవరి, 07 (ప్రజా జ్యోతి):**
మండలంలో పలువురు సర్పంచులు బుధవారం రోజు అంగన్వాడి కేంద్రాలలో అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడి కేంద్రాలలో బాలామృతం గుడ్లు, పిల్లలకు పౌష్టికాహారం, హాజరు పట్టికను పరిశీలించారు. పిల్లలపై అంగన్వాడి టీచర్లు శ్రద్ధ వహించి సమయపాలన పాటిస్తూ విధులు నిర్వహించాలని సూచించారు. అక్షరాభ్యాస కార్యక్రమంలో భాగంగా ఓడేడు గ్రామ సర్పంచ్ పోతిపెద్ది కవిత కిషన్ రెడ్డి. పాల్గొని చిన్నారులకు అక్షరాభ్యాసం అన్న ప్రసన్న చేశారు. అనంతరం సర్పంచ్ కవిత కిషన్ రెడ్డి మాట్లాడుతూ, ప్రతి ఒక్క తల్లిదండ్రులు తమ చిన్నారులను అంగన్వాడి కేంద్రానికి పంపించాలని అంగన్వాడీలో లభించే పౌష్టిక ఆహారం, బాలామృతం, తల్లిదండ్రులు పిల్లలకు వాడించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దాసరి ప్రశాంత్, పంచాయతీ కార్యదర్శి బుర్ల రాజేందర్, వార్డు సభ్యులు రత్న రాజేశ్వరి, అంగన్వాడి టీచర్స్ మల్లోజ్వల మధుమతి, రెడ్డి రజిత,ఆశా వర్కర్లు నరెడ్ల సుజాత, పాల సరిత, ఆయా_ఒగర్ల నర్సమ్మ పాల్గొన్నారు.



# కలెక్టర్‌ను కలిసిన మంచరామి సర్పంచ్ ఉప్పు లక్ష్మి

**శిథిలావస్థలో ఉన్న పాఠశాల భవనం నూతన భవనం మంజూరుకు వినతి**

**సుల్తానాబాద్, జనవరి 7: (ప్రజా జ్యోతి):**
పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షను మంచరామి గ్రామ సర్పంచ్ ఉప్పు లక్ష్మి మర్యాదపూర్వకంగా కలుసుకొని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల భవనం పూర్తిగా శిథిలావస్థకు చేరుకుని విద్యార్థులకు ప్రమాదకరంగా మారిన విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. పాఠశాల భవనం శిథిలమవ్వడంతో విద్యార్థుల భద్రతకు ముప్పు ఏర్పడుతోందని పేర్కొంటూ, తక్షణమే నూతన స్కూల్ భవనం మంజూరు చేయాలని వినతిపత్రం సమర్పించారు. అలాగే మంచరామి గ్రామానికి సంబంధించిన పలు మౌలిక వసతులు, అభివృద్ధి సమస్యలపై కూడా కలెక్టర్‌తో చర్చ జరిపి పరిష్కారాలు సూచించారు. ఈ అంశాలపై కలెక్టర్ కోయ శ్రీ హర్ష



సానుకూలంగా స్పందించి, తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు సర్పంచ్ ఉప్పు లక్ష్మి తెలిపారు.

# మహిళా సంఘాల రుణాల రికవరి పై ప్రత్యేక దృష్టి సారించాలి

**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష-మహిళా సంఘాల రుణాలు డిఫాల్ట్ కాకుండా చర్యలు**
**-ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఎన్.పి.ఏ కాకుండా జాగ్రత్తలు పాటించాలి**
**-అలాట్ మెంట్ కు మించి రైస్ మిల్లులకు ధాన్యం తరలించ వద్దు**
**-సెర్ప్ కార్యకలాపాల పై సమీక్ష చేసిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), జనవరి-07:-**
మహిళా సంఘాల రుణాల రికవరి పై ప్రత్యేక దృష్టి సారించి , ఫిబ్రవరి 15 నాటికి పెండింగ్ రుణాల రికవరీ పూర్తి చేయాలనిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సెర్ప్ కార్యకలాపాల పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి బ్యాంకు లింకేజీ రుణాలు పంపిణీ లక్ష్యంలో 90 శాతం పూర్తి చేశామని తెలిపారు. ధర్మారం, ఎలిగేడు ,ముత్తారం , శ్రీరాంపూర్ లో రుణాల పంపిణీ తక్కువగా ఉందని, ఆ మండలాల్లో రుణాల పంపిణీ పట్ల శ్రద్ధ వహించాలని అన్నారు. జిల్లాలోని చాలా మండలాల్లో ఆర్థికంగా రుణ లక్ష్యలను పూర్తి చేసినప్పటికీ, స్వశక్తి మహిళా సంఘాల సంఖ్యలో చేరుకోలేదని, నిర్దేశించుకున్న లక్ష్యం ప్రకారం స్వశక్తి మహిళా సంఘాల సంఖ్య తప్పనిసరిగా చేరుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. మండలాల్లో అవసరమైన చోట నూతన మహిళా సంఘాలను ఏర్పాటు చేసి రుణ లక్ష్యలు పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. మహిళా సంఘాల రుణాల రికవరి ఎక్కడా డిఫాల్ట్ ఉండటానికి వీలు లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. మహిళా సంఘాల సొమ్ము ఎక్కడా దుర్వినియోగం చేయవద్దని అన్నారు. జనవరి చివరి నాటికి ఎన్.పి.ఏ మన జిల్లాలో అతి తక్కువ ఉండాలని, 100% రికవరీ వైపు దృష్టి సారించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. రుణాల చెల్లింపులో నిర్లక్ష్యం, అలసత్వం వహించే మహిళా సంఘాల పట్ల రెవెన్యూ రికవరి యాక్ట్ అమలు చేయాలని, అవసరమైతే వారికి సంబంధించిన ఆస్తులు, భూముల వేలం ప్రక్రియ చేపట్టాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి సంబంధించి 1100 పైగా లబ్ధిదారులకు మహిళ స్వయం సహాయక సంఘాల ద్వారా లక్ష రూపాయల రుణం అందించినా చాలా మంది లబ్ధిదారులు ఇంటి నిర్మాణం ప్రారంభించడం లేదని కలెక్టర్ తెలిపారు. మండలాల్లో అధికారులు రుణం పంపిణీ చేసిన లబ్ధిదారులను ఫాలో అప్ చేస్తూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ప్రారంభించేలా చూడాలని లేని పక్షంలో సంబంధిత లక్ష రూపాయల రుణ రికవరీ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఇండ్ల నిర్మాణం ప్రారంభించని లబ్ధిదారులకు త్వరలో ఇందిరమ్మ ఇండ్లను రద్దు చేస్తామని, అప్పుడు ఆ రుణాలు ఎన్.పి.ఏ అయ్యే అవకాశం ఉంటుందని, అలా జరగకుండా అధికారులు జాగ్రత్తలు వహించాలని కలెక్టర్ సూచించారు. మహిళా సంఘాల గ్రేడింగ్ సరిగ్గా నమోదు చేయాలని కలెక్టర్ తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలకు సంబంధించి గన్ని బ్యాగుల రికన్సిలేషన్ పూర్తి చేయాలని, మహిళా సంఘాలకు 100% కమీషన్ పూర్తి స్థాయిలో అందేలా చూడాలని అన్నారు. ధాన్యం కేంద్రాల నిర్వాహకులు కొంతమంది అలాట్ మెంట్ కు మించి రైస్ మిల్లులకు ధాన్యం తరలించినట్లు గుర్తించామని, రాబోయే సీజన్ నుంచి ఇటువంటి సంఘటనలు పునరావృతం కావద్దని కలెక్టర్ స్పష్టం చేశారు. ఆర్థిక లావాదేవీల సంబంధించి అన్ని వివరాలను ఆన్ లైన్ లో ఎప్పటికప్పుడు రికార్డ్ అప్డేట్ చేయాలని అన్నారు. విఓఏ భవనాల నిర్మాణానికి గ్రామ పంచాయతీ తీర్మానంతో ప్రతిపాదనలు జనవరి 26 నాటికి పంపాలని అన్నారు. వీ-హబ్ ను వచ్చే వారం ప్రారంభించే అవకాశం ఉందని, ఆసక్తి గల మహిళలకు అవసరమైన శిక్షణ అందించేందుకు రిజిస్టర్ చేయాలని, వీరు రెగ్యులర్ గా శిక్షణ తీసుకునేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కాళిందిని, అదనపు డిఆర్డిఓ రవీందర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# చర్లపల్లిలో ఇందిరమ్మ చీరల పంపిణీ

**ఎండపల్లి,జనవరి 7, (ప్రజాజ్యోతి):**
మండలంలోని చర్లపల్లి గ్రామంలో సర్పంచ్ పడిదం లావణ్య, మొగిలి గురువారం రోజున ఇందిరమ్మ చీరల పంపిణీ చేశారు,రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఆత్మగౌరవాన్ని పెంచే లక్ష్యంతో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. కాగా ఇటీవల స్థానిక ఎన్నికల నేపథ్యంలో కోడ్ దృష్ట్యా చీరల పంపిణీ కార్యక్రమం నిలిచిపోయిన విషయం విదితమే, గ్రామంలో మహిళలకు చీరల పంపిణీ చేసిన సందర్భంగా సర్పంచ్ పడిదం లావణ్య మొగిలి మాట్లాడుతూ, మహిళల



అభ్యున్నతికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని ఆయన అన్నారు. అర్హులైన వారందరికీ చీరలు పంపిణీ జరుగుతుందని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అలుగం తిరుపతి,వార్డు సభ్యులు, మహిళలు,పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# రామానుజ జీయర్ స్వామి ఆశీస్సులతో మచ్చుపేట ఉప సర్పంచ్ కి ఘన సన్మానం



ముత్తారం,జనవరి 07(ప్రజా జ్యోతి): శ్రీశ్రీశ్రీ రామానుజ జీయర్ స్వామి చేతుల మీదుగా బుధవారం రోజు ముత్తారం మండలం మచ్చుపేట గ్రామ ఉప సర్పంచ్ గా దొంతుల రాకేష్ ఎన్నికైనందుకు గాను ప్రగతి పాఠశాల కరస్పాండెంట్ అబ్బుకేశవరెడ్డి ఆధ్వర్యంలో స్వామివారిచే సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర విజ్ఞా వికాస్,గౌరవ ట్రస్మ రాష్ట్ర అధ్యక్షులు యాదగిరి శేఖర్ రావు, ఓదెలు, రాజయ్య లక్ష్మనారాయణ పాఠశాల ఇంచార్జ్ గోవర్ధన్ రావు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు కార్యక్రమంలో పాల్గొని సన్మానించారు.

# ఇసుక ట్రాక్టర్ యజమానులు నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి

**-రోడ్లపై కేజీ వీల్లు తిప్పితే వాహనాలు సీజ్ కఠిన చర్యలు తప్పవు**

**-సెల్‌ఫోన్‌తో డ్రైవింగ్ చేస్తే ఉపేక్షించేది లేదు- పెద్దపల్లి ఏసీపీ గజ్జి కృష్ణ**




సుల్తానాబాద్, జనవరి 7 (ప్రజా జ్యోతి): మానేరు పరివాహక ప్రాంతంలో ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ యజమానులు, వ్యవసాయ ఆధారిత ట్రాక్టర్ నిర్వాహకులు ప్రభుత్వ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, నిబంధనల ఉల్లంఘనకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని పెద్దపల్లి ఏసీపీ గజ్జి కృష్ణ హెచ్చరించారు.బుధవారం సుల్తానాబాద్ పోలీస్ స్టేషన్‌లో సీఐ సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో ఎస్సై చంద్రకుమార్ నిర్వహించిన ట్రాక్టర్ యజమానుల సమావేశానికి ఏసీపీ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మండలంలో దాదాపు వెయ్యి వరకు ఉన్న ట్రాక్టర్లు, ఏడు గ్రామాల పరిధిలో మానేరు పరివాహక ప్రాంతంలో ఇసుక రవాణా చేస్తున్న యజమానులు తమ జీవనోపాధి కొనసాగించుకుంటూనే నిబంధనల మేరకు వ్యవహరించాలని సూచించారు.స్థానిక అవసరాల కోసం పెద్దపల్లి నియోజకవర్గానికి అనుమతించిన ఇసుకను అదే నియోజకవర్గ పరిధిలో మాత్రమే వినియోగించుకోవాలని, అక్రమ రవాణా చేయడం, అధిక ధరలకు విక్రయించడం నేరమని స్పష్టం చేశారు. వాగుల్లో జేసీబీలు పెట్టి లోడ్ చేయడం, అక్రమంగా నిల్వ చేసి హైదరాబాద్ వంటి మహానగరాలకు తరలించడం చేస్తే వాహనాలను సీజ్ చేసి కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు మాత్రమే నిబంధనల ప్రకారం ఇసుక రవాణా చేయాలని, కరీంనగర్, జగిత్యాల, కోరుట్ల, మెట్టుపల్లి తదితర ప్రాంతాలకు తరలిస్తే ఉపేక్షించేది లేదన్నారు. అలా పట్టుబడిన వాహనాలు కేసుల్లో చిక్కుకుని తుప్పు పట్టే పరిస్థితి వస్తుందని తెలిపారు. మరో 15 రోజుల్లో శాటిలైట్ ఆధారంగా పెద్దపల్లి పరిధిలో వాహనాల కదలికలన్నింటినీ పర్యవేక్షిస్తామని, నియోజకవర్గ స్థాయిలో ప్రత్యేక సమావేశం నిర్వహించి వివరాలు తెలియజేస్తామన్నారు.ఇందిరమ్మ గృహాలు, ప్రభుత్వ అవసరాలకు మాత్రమే ఇసుక సరఫరా చేయాలని, అక్రమ దందాల ద్వారా కాకుండా చట్టబద్ధంగా జీవనోపాధి పొందాలని సూచించారు. గ్రామాల్లో ప్రజల సౌకర్యార్థం వేసిన రోడ్లపై కేజీ వీల్లతో ట్రాక్టర్లు నడిపి రోడ్లను ధ్వంసం చేస్తున్నారని, ఇకపై అలాంటి వాహనాలను ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టబోమన్నారు. వ్యవసాయ పనుల కోసం కేజీ వీల్లు అవసరమైతే పొలాల వద్ద మాత్రమే వినియోగించాలని స్పష్టం చేశారు.సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం, అతివేగం, ఓవర్‌టేకింగ్, రాంగ్‌రూట్‌లో వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని, 108 అంబులెన్స్‌లు, పోలీస్ వాహనాలకు కూడా ఇబ్బందులు కలుగుతున్నాయని చెప్పారు. ప్రతి ట్రాక్టర్‌కు సంబంధిత ధ్రువీకరణ పత్రాలు తప్పనిసరిగా ఉండాలని, పత్రాలు లేకుంటే ప్రమాద సమయంలో తీవ్ర సమస్యలు ఎదురవుతాయని హెచ్చరించారు.నిబంధనలు అతిక్రమించిన ఎవరిపైనా చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఏసీపీ స్పష్టం చేశారు.ఈ సమావేశంలో సీఐ సుబ్బారెడ్డి, ఎస్సై చంద్రకుమార్, పోలీస్ సిబ్బంది, మండలంలోని వివిధ గ్రామాల ట్రాక్టర్ యజమానులు, డ్రైవర్లు పాల్గొన్నారు.

# సర్పంచ్ జంగిటి అంజయ్య ఆధ్వర్యంలో క్రికెట్‌పోటీలు



క్రికెట్ పోటీల ప్రారంభోత్సవానికి అతిథులుగా హాజరైన సర్పంచుల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు వేణుగోపాల్ రావ్,ఉప సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షుడు ఆసాని శ్రీకాంత్ రెడ్డి. తంగళ్లపల్లి మండలం గండి లచ్చిపేట గ్రామంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని గ్రామ యువతకు క్రికెట్ పోటీలను ఏర్పాటు చేసిన గ్రామ సర్పంచ్ జంగిటి అంజయ్య. క్రికెట్ పోటీలను ప్రారంభించి,క్రీడాకారులను పరిచయం చేసుకొని మాట్లాడిన బిఆర్ఎస్ నాయకులు. క్రీడలు మానసిక,శారీరక ఉల్లాసాన్ని కలిగిస్తాయని,క్రీడలతో స్నేహభావం పెంపొందుతుందని, గెలుపోటములు,సహజమని యువతకు సూచించిన వేణు గోపాల్ రావు. ఈ టోర్నీలో గెలుపొందిన జట్టుకు మొదటి బహుమతి 10000 రూపాయలు,రన్నర్ అప్ కు 5000 రూపాయలు సర్పంచ్ జంగిటి అంజయ్య అందజేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జంగిటి అంజయ్య,సర్పంచ్ల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు వేణుగోపాలరావు, ఉప సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడు ఆసాని శ్రీకాంత్ రెడ్డి,ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు బోన్ల శ్రీశైలం,గ్రామ పెద్దమనిషి దేవుని నరసయ్య,బల్లెపు దేవయ్య,కిషన్,దేవుని రమేష్,బిక్షపతి,బిపేట మల్లేశం,వార్డ్ మెంబర్లు,గ్రామస్తులు యువకులు తదితరులు ఉన్నారు.

# జనశక్తి కార్యకలాపాల పేరిట బెదిరింపు

**ఒక ముఠాగా ఏర్పడి బెదిరింపులకు పాల్పడలనుకున్న నలుగురు వ్యక్తుల అరెస్ట్**

**వారి వద్ద 9ఎం పిస్టల్,05 రౌండ్స్ స్వాధీనం**



రాజన్న సిరిసిల్ల ప్రతినిధి జనవరి 7 (ప్రజా జ్యోతి): రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన తోకల శ్రీకాంత్, దాసరి తిరుపతి, పయ్యలవు గోవర్ధన్ ,జగిత్యాల జిల్లాకు చెందిన మంజరి సురేందర్, అనే నలుగురు వ్యక్తులు ముఠాగా ఏర్పడి జనశక్తి కార్యకలాపాల పేరుతో బెదిరింపులకు గురి చేయడం,డబ్బు వసూలు చేయడం,భూ వివాదాలలో జోక్యం చేసుకోవడం లాంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలలో పాల్గొనడానికి ప్రయత్నిస్తున్నరన్న నమ్మదగిన సమాచారం మేరకు తంగళ్లపల్లి గ్రామ శివారులో వాహనాల తనిఖీ చేస్తుండగా అనుమానాస్పదంగా కనిపించిన వీరిని ఆపి తనిఖీ చేయగా వీర వద్ద ఒక్కటి 9 ఎం ఎం పిస్తోల్ 05 రౌండ్స్ ఉండగా వాటిని స్వాధీన పర్చుకొని నలుగురు నిందితులను అరెస్ట్ చేసి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు.ప్రజలను బెదిరించడం, అక్రమ కార్యకలాపాలకు పాల్పడడం వంటి చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని, చట్టవిరుద్ధ కార్యకలాపాల్లో పాల్గొనే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు.నిందితుల యొక్క వివరాలు.1). తోకల శ్రీకాంత్ తండ్రి మల్లేశం, 34 సంవత్సరాలు, కులం: గొల్ల, నివాసం రామన్నపల్లి గ్రామము తంగళ్లపల్లి మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లా (గతంలో నిషేధిత జనశక్తి సంస్థతో సంబంధం ఉన్న వ్యక్తి).2). దాసరి తిరుపతి తండ్రి రాజయ్య, 43 సంవత్సరాలు, కులం:- తేనుగు, వృత్తి: ఆటో డ్రైవర్, నివాసము సారంపల్లి గ్రామము తంగళ్లపల్లి మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లా.3). వంజరి సురేందర్ విశ్వనాథ్ బాదం సూర్య ప్రకాష్ రెడ్డి తండ్రి రాజమల్లు, వయస్సు:-57 సంవత్సరాలు, కులం: వంజరి, నివాసం కుమ్మరిపల్లె గ్రామము వెల్గటూర్ మండలం, జగిత్యాల జిల్లా (గతంలో నిషేధిత జనశక్తి సంస్థతో సంబంధం ఉన్న వ్యక్తి).4). పయ్యావుల గోవర్ధన్ o/ శ్రీ ఎల్లయ్య, వయస్సు: - 31 సంవత్సరాలు, నివాసము పెద్దలింగాపూర్ గ్రామముఇల్లంతకుంట మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లా (గతంలో నిషేధిత జనశక్తి సంస్థతో సంబంధం ఉన్న వ్యక్తి). అని పోలీసులు వెల్లడించారు.

# మోడీ గిఫ్ట్ సైకిళ్ల పంపిణీ

**కోనరావుపేట:జనవరి.07(ప్రజాజ్యోతి):**



కొనరావుపేట మండలం లోని కనగర్తి,మామిడిపల్లి,మరియు బావుసాయిపేట గ్రామల లో కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయుమోదీ గిఫ్టు సైకిళ్ళ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. భారతీయ జనతా పార్టీ కోనరావుపేట మండల అధ్యక్షులు ధర్మారం గ్రామ సర్పంచ్ మిర్యాల్ కార్ బాలాజీ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ బండి సంజయ్ మన ఎంపీగా మరియు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి గా ఉండటం చాలా సంతోషంగా ఉందని బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం, వేములవాడ ప్రభుత్వ ఆస్పత్రి లో వైద్యానికి కావలసిన లక్ష 80 వేల పరికరాలను అందించరని అలాగే సిరిసిల్ల,హుస్నాబాద్ , కరీంనగర్ లో నిరుపేద కుటుంబాలు వైద్యము కొరకు అవసరమయిన సామాగ్రి నీ అందించి, వైద్యం తో పాటు విద్యార్థిని విద్యార్థులకు కూడా బడి దూరం కాకుండా బడి పిల్లలు భారం అని బాధపడకుండా. బడి చేరువయ్యే విధంగా దూరాన్ని చేర్చేస్తూ బడిని దగ్గర చేసి.10 వ తరగతి చదువుతున్న విద్యార్థులు కళ్లలో ఆనందోత్సవాన్ని చూడాలని అలాగే విదార్థులు మంచి ఫలితాలు సాధించాలని సూచించారు ఈ కార్యక్రమంలో సర్పంచులు , ప్రధానోపాధ్యాయులు, మరియు అమ్మ ఆదర్శ పాఠశాల అధ్యక్షురాలు, బీజేపీ కోలా కృష్ణస్వామి డిస్ట్రిక్ కౌన్సిల్ నెంబర్ గొట్టె రామచంద్రం,మాజీ సర్పంచ్ జవ్వాజి తిరుపతి గౌడ్, డాక్టర్ మాలయ్య గట్టు గిరి పిల్లి మల్లేశం విజయ్ వెంకట్ దుర్గం తిరుపతి బంటు నవీన్ ప్రజా ప్రతినిధి లు మరియు బీజేపీ గ్రామాల బాత్ అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంకుసాపూర్ ఎంపీటీసీ స్థానం ఎస్సీలకు కేటాయించాలి



**తంగళ్ళపల్లి జనవరి 7 (ప్రజా జ్యోతి):** తంగళ్ళపల్లి మండలంలోని అంకుసాపూర్,లక్ష్మీపూర్ గ్రామాల ఎంపీటీసీ స్థానం ఎస్సి రిజర్వుడ్ చేయాలనీ సిరిసిల్ల ఆర్డిఓ కు వినతి పత్రం అందజేసిన ఎమ్మార్పీఎస్ మండల నాయకులు. ఈ కార్యక్రమంలో తంగళ్ళపల్లి ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు సావనపల్లి బాలయ్య,కురుమ రాజయ్య వార్డు మెంబర్లు మునిగే మల్లేశం,మునిగే శంకర్,తక్కల్ల కుశాల్ మల్లారం నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాలల్లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

**జమ్మికుంట, జనవరి07 ( ప్రజాజ్యోతి ):** సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో 5వ తరగతి ప్రవేశాల కోసం దరఖాస్తు చేసుకోవాలని జమ్మికుంట గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ సి. హెచ్. లచ్చయ్య కోరారు.. అర్హులైన విద్యార్థులు ఈ నెల 21 లోపు కుల ధ్రువీకరణ, ఆదాయం ధ్రువపత్రాలతో మీసేవ కేంద్రాల్లో రూ.100 ఫీజు చెల్లించి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. 6వ తరగతి నుండి నుంచి 9వ తరగతి వరకు మిగిలిన సీట్ల కోసం దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఫిబ్రవరి22న ప్రవేశ పరీక్ష ఉంటుందని అన్నారు.



# సమాజంలో జర్నలిస్టులది కీలక పాత్ర

**- జస్టిస్ చంద్రకుమార్**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), జనవరి 7 :** సమాజాన్ని సరైన దిశలో నడిపించడంలో జర్నలిస్టుల పాత్ర అత్యంత కీలకమని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు విశ్రాంత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ చంద్రకుమార్ అన్నారు. మంగళవారం పెద్దపల్లిలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్టులు, తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్టు అసోసియేషన్ వ్యవస్థాపక నాయకులు ఆరెల్లి మల్లేష్, లైసెట్టి రాజులను జస్టిస్ చంద్రకుమార్ శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో జస్టిస్ చంద్రకుమార్ మాట్లాడుతూ సమాజంలో జరుగుతున్న అవినీతిని వెలికి తీసి, నిజాన్ని నిర్భయంగా ప్రజల ముందుకు తీసుకువచ్చే బాధ్యత జర్నలిస్టులదేనని అన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయడంలో పాత్రికేయులు కీలక భూమిక పోషిస్తున్నారని ప్రశంసించారు. పత్రికా రంగాన్ని మరింత ముందుకు తీసుకెళ్లే దిశగా జర్నలిస్టులు అంకితభావంతో పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బీసీ సంఘం జాతీయ నాయకులు తాడూరి శ్రీమాన్, స్వామి వివేక్ పటేల్, ఎడెల్లి మల్లేష్, తుంగ రామరాజు తదితరులు పాల్గొన్నారు.



# చిల్డ్రన్ హోం నిర్మాణ పనుల్లో వేగం పెంచాలి

**-ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్-వృద్ధుల ఆశ్రమం సందర్శన, పండ్ల పంపిణీ**



**తంగళ్ళపల్లి, జనవరి 7 (ప్రజా జ్యోతి):** చిల్డ్రన్ హోం భవన నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. తంగళ్ళపల్లి మండలం మండేపల్లి పరిధిలో టీజీఈడబ్ల్యూఐడీసీ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న చిల్డ్రన్ హోం నిర్మాణ పనులను ఇంచార్జి కలెక్టర్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా భవన నిర్మాణ ప్లాన్, పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. పనుల్లో వేగం పెంచాలని, నిర్ణీత గడువులోగా పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలని ఇంచార్జి కలెక్టర్ ఆదేశించారు. **త్యాగరాజస్వామిఆరాధనఉత్సవాలకు తీసుకువెళ్ళండిః**తంగళ్ళపల్లి మండలం మండేపల్లిలోని ప్రభుత్వ వృద్ధుల ఆశ్రమంలోని వృద్ధులను వేములవాడలో నిర్వహించనున్న త్యాగరాజ స్వామి ఆరాధన ఉత్సవాలకు తీసుకువెళ్లాలని జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మరాజంకు ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు.తంగళ్ళపల్లి మండలం మండేపల్లిలోని ప్రభుత్వ వృద్ధుల ఆశ్రమాన్ని ఇంచార్జి కలెక్టర్ బుధవారం సందర్శించారు. ముందుగా ఆవరణ,వసతి గదులు,వంట గది,సామగ్రి పరిశీలించారు. ఈ సందర్భంగా వృద్ధులకుపండ్లుపంపిణీచేశారు.ప్రతిరోజూటిఫిన్,భోజనం,ఆరోగ్య అంశాలపై వృద్ధులను అడిగి తెలుసుకున్నారు. మొత్తం ఎందరు వృద్ధులు ఆశ్రయం పొందుతున్నారో ఆరా తీసారు. 37 మంది ఉన్నారని ఇంచార్జి కలెక్టర్ దృష్టికి జిల్లా సంక్షేమ అధికారి తీసుకువెళ్లారు. అనంతరం ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. వృద్ధుల సంరక్షణ పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని,వైద్య శాఖ వద్ద ఉన్న పాలియేటివ్ కేర్ వాహన సేవలు వృద్ధుల కోసం వినియోగించాలని సూచించారు. వృద్ధులను విహార యాత్రలకు తీసుకువెళ్లాలని పేర్కొన్నారు. పరిశీలనలో జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మరాజం,సర్పంచ్ గాధగోని సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# మా కాంగ్రెస్ పార్టీ గెలుపును ఎవరు ఆపలేరు

**సిరిసిల్ల ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి -కాంగ్రెస్ పార్టీలో పలువురు చేరిక**



**ఎల్లారెడ్డిపేట జనవరి 7 ప్రజా జ్యోతి :** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సిరిసిల్ల కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో వివిధ గ్రామాలకు చెందిన పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరిన సందర్భంగా కేకే మహేందర్ రెడ్డి మాట్లాడుతూ బి ఆర్ ఎస్ పార్టీ డబ్బులు పంచినప్పటికీ సర్పంచ్ గా ఎన్నికల్లో మా అభ్యర్థుల గెలుపును ఆపలేదు బిఆర్ఎస్ పార్టీ విచ్చలవిడిగా డబ్బులు పంచి గెలవాలని చూసినప్పటికీ మాజీ మంత్రి కేటీఆర్ తన నియోజకవర్గంలో అభ్యర్థుల కోసం దాదాపుగా 12 కోట్ల రూపాయలను వెదజల్లడం జరిగింది అయినప్పటికీ మంత్రిగా ప్రాతినిధ్య వహించిన అభివృద్ధి చేసిన చెప్పినప్పటికిని ఆయన మాటను ప్రజలు ఎవరు విశ్వసించలేదని ఎల్లారెడ్డిపేట మినహాయించుకొని ఏ మండల కేంద్రంలో కూడా టిఆర్ఎస్ పార్టీ విజయం సాధించలేదన్నారు ఎల్లారెడ్డిపేట మండలంలో 10 గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు సర్పంచ్గా గెలుపొందడం జరిగిందని ఈ సందర్భంగా ప్రతి సర్పంచులను పేరుపేరునా అభినందించారు. రాచర్ల గొల్లపల్లి గ్రామానికి చెందిన గుర్రాల రాజిరెడ్డి ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో స్వల్ప ఓట్ల మెజార్టీతో ఓడిపోయిన గుర్రాల రాజిరెడ్డి బిఆర్ఎస్ పార్టీ లో నిజమైన పార్టీ కార్యకర్తలకు గుర్తింపు ఇవ్వలేదని ఆవేదనతో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని అదేవిధంగా ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన బిజెపి పార్టీలో పనిచేసిన వంగ శ్రీకాంత్ రెడ్డి ఆ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. రాజన్నపేట, తిమ్మాపూర్ ,అక్క పెల్లి గ్రామాల నుండి భారీ సంఖ్యలో కార్యకర్తలు కేకే మహేందర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు .రానున్న స్థానిక సంస్థల జెడ్పిటిసి ఎంపీటీసీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాలను గెలుచు కొంటామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నరసయ్య కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు లక్ష్మారెడ్డి ,మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఎస్కే షరాబేగం, వైస్ చైర్మన్ గుండాటి రామ్ రెడ్డి సర్పంచులు కిషన్ ,నాగరాజు మేడిపల్లి దేవానందం, డైరెక్టర్ తిరుపతిరెడ్డి ,శ్రీనివాస్ ,రవి బండారి బాల్రెడ్డి, సుధాకర్ గౌడ్, దేవేందర్ యాదవ్, బాలకిషన్ ,తేజ శ్రీనివాస్ ,దేవేందర్ తిరుపతిలో పాల్గొన్నారు.

# సొంత గూటికి యువనేత ప్రశాంత్ పటేల్

**కేంద్రమంత్రి బండి సంజయ్ సమక్షంలో బీజేపీలో చేరిక**

**వీణవంక, జనవరి 7, ( ప్రజాజ్యోతి ):** యువ నాయకుడు మద్దుల ప్రశాంత్ సొంత గూటికి చేరారు. బుధవారం హుజురాబాద్‌లో కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ సమక్షంలో, బీజేపీ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఆయన భారతీయ జనతా పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి బండి సంజయ్ స్వయంగా ప్రశాంత్‌ను పార్టీలోకి ఆహ్వానించగా, జిల్లా అధ్యక్షుడు కృష్ణారెడ్డి బీజేపీ కండువా కప్పి ఘనంగా స్వాగతించారు.మద్దుల ప్రశాంత్ గతంలో బీజేపీలో క్రియాశీలకంగా పనిచేసిన సంగతి తెలిసిందే. కరోనా వంటి కష్టకాలంలోనూ, ఇతర సందర్భాల్లోనూ అనేక సేవా కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు అండగా నిలిచారు. అలాంటి యువ నాయకుడు మళ్లీ బీజేపీలో చేరడంపై పార్టీ శ్రేణులు, అభిమానులు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ప్రశాంత్ మాట్లాడుతూ, బండి సంజయ్ నాయకత్వంలో క్రమశిక్షణ కలిగిన కార్యకర్తగా ముందుకు సాగుతూ, ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా పనిచేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు పుప్పాల రఘు, వీణవంక మండల అధ్యక్షుడు బత్తిని నరేష్ గౌడ్, జిల్లా నాయకులు చెన్నమనేని నరసింహారాజు, రామిడి ఆదిరెడ్డి, గొడుగు వినోద్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



# బహుజనుల పాలిట రాజ్యాంగమే రక్షక కవచం

## వెనుకబడిన వర్గాలకు బాబాసాహెబ్ కల్పించిన హక్కులు అజరామరం

## సమతా సైనిక దళ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ మార్షల్ దుర్గం నగేష్






**ఎన్టీపీసీ, (ప్రజాజ్యోతి),, జనవరి 7:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారు సామాజిక న్యాయమే కేంద్రబిందువుగా రూపొందించిన రాజ్యాంగం నేడు దేశంలోని బీసీ, ఎస్సీ, ఎస్టీ మరియు మహిళా లోకానికి అసలైన రక్షక కవచమని సమతా సైనిక దళ్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ మార్షల్ దుర్గం నగేష్ పేర్కొన్నారు. సమానత్వం అంటే కేవలం అందరికీ ఒకేలా ఇవ్వడం కాదని, అణగారిన వర్గాలను చేయి పట్టి ముందుకు నడిపించడమే నిజమైన న్యాయమని బాబాసాహెబ్ నిరూపించారని ఆయన కొనియాడారు. **ఈ సందర్భంగా రాజ్యాంగం కల్పించిన విప్లవాత్మక హక్కులను ఆయన వివరించారు: 1. బీసీల అభివృద్ధికి పునాది (ఫౌండేషన్):** బీసీలకు విద్య మరియు ఉద్యోగాల్లో తలుపులు తెరిచింది అంబేద్కర్ గారేనని నగేష్ గుర్తుచేశారు. ఆర్టికల్ 15(4), 16(4) ద్వారా రిజర్వేషన్లు, ఆర్టికల్ 340 ద్వారా వెనుకబడిన తరగతుల గుర్తింపుకు కమిషన్ ఏర్పాటు చేసే అధికారం కల్పించడం వల్లనే నేడు బీసీలు పాలనలో భాగస్వామ్యం పొందగలుగుతున్నారని తెలిపారు. **2. ఎస్సీలకు గౌరవం మరియు రక్షణ (గార్డ్):** దళిత సమాజానికి ఆత్మగౌరవాన్ని ప్రసాదించిన ఘనత అంబేద్కర్ దేనని ఆయన అన్నారు. ఆర్టికల్ 17 ద్వారా అంటరానితనాన్ని రూపుమాపడం, ఆర్టికల్ 330, 332 ద్వారా రాజకీయ రిజర్వేషన్లు కల్పించడం వల్లనే నేడు ఎస్సీలు చట్టసభల్లో గళం విప్పగలుగుతున్నారని పేర్కొన్నారు. **3. గిరిజనుల స్వయంపాలన (రూల్):** గిరిజన ప్రాంతాల సంస్కృతిని, భూములను రక్షించేందుకు ఆర్టికల్ 244 (5వ, 6వ షెడ్యూల్స్) ద్వారా ప్రత్యేక స్వయంపాలన హక్కులను కల్పించారని, అటవీ సంపదపై గిరిజనులకే హక్కు ఉండాలని అంబేద్కర్ ఆకాంక్షించారని నగేష్ వివరించారు. **4. మహిళా సాధికారత - మాతృత్వ హక్కులు:** మహిళల పట్ల వివక్షను అరికట్టేందుకు ఆర్టికల్ 14, 15 ద్వారా సమానత్వం కల్పించడమే కాకుండా, ఆర్టికల్ 39(డ) ద్వారా సమాన వేతన హక్కును కల్పించారని తెలిపారు. ముఖ్యంగా గర్భిణీ స్త్రీల కోసం ఆర్టికల్ 42 ద్వారా ప్రసూతి సౌకర్యాలు (మెటర్నిటీ =వత్రీఅవట) కల్పించడం బాబాసాహెబ్ మానవీయ దృక్పథానికి నిదర్శనమని కొనియాడారు. **హక్కుల పరిరక్షణే మన బాధ్యత:** "అంబేద్కర్ గారు కల్పించిన ఈ రాజ్యాంగ హక్కుల వల్లే నేడు అణగారిన వర్గాలు ఆర్థిక స్వావలంబన దిశగా సాగుతున్నాయి. ఈ హక్కులను కాపాడుకోవడం, రాజ్యాంగ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం మనందరి బాధ్యత" అని డాక్టర్ మార్షల్ దుర్గం నగేష్ స్పష్టం చేశారు.

# కోతులను పట్టిస్తున్న సర్పంచ్ సంపత్ రెడ్డి

## -సర్పంచ్ కు ధన్యవాదాలు తెలియజేస్తున్న ప్రజలు



**చిగురుమామిడి( ప్రజా జ్యోతి)7,** :లంబాడిపల్లె గ్రామంలో గత పది సంవత్సరాల నుండి తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్న కోతుల బెడద నుండి ప్రజలను రక్షించడానికి గ్రామంలో సర్పంచ్ కాటం సంపత్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం నుండి కోతులను పట్టడం ప్రారంభించారు.ఎన్నికలకు ముందు గ్రామ ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ప్రజలను ఇబ్బందుల గురిచేస్తున్న కోతులను పట్టిస్తున్నట్లు చెప్పారు. పట్టుకున్న కోతులను అడవుల్లో వదిలిపెడతామని చెప్పారు.భవిష్యత్తులో కోతుల బెడద లేకుండా ఇలాగే కోతులను పట్టడం జరుగుతుందని,కోతులను పట్టడానికి సహకరిస్తున్న గ్రామ ప్రజలకు గ్రామ సర్పంచ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# రాష్ట్రస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో పీఎం శ్రీ బొప్పాపూర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ప్రతిభ



**ఎల్లారెడ్డిపేట జనవరి 7 (ప్రజా జ్యోతి ):** ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల బొప్పాపూర్ పాఠశాలకు చెందిన విద్యార్థులు కామారెడ్డిలో నిర్వహించిన రాష్ట్రస్థాయి వైజ్ఞానిక సైన్స్ ప్రదర్శనలో పీఎం శ్రీ రాచర్ల బొప్పాపూర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు తమ ప్రతిభతో అందరి ప్రశంసలు అందుకున్నారు .ఈ కార్యక్రమంలో పాఠశాల సీనియర్ ,జూనియర్ విభాగాలకు చెందిన విద్యార్థులు వినూత్నమైన వైజ్ఞానిక ప్రదర్శనలో ఆకట్టుకున్నారు. సీనియర్స్ విభాగం నుంచి పదవ తరగతి విద్యార్థి స్రవంతేజ రూపొందించిన పాడి సీడ్ మిల్లింగ్ సపరేట్ మిషన్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది .ఈ నమూనా ను ఎస్ సి ఆర్ టి డైరెక్టర్ గాజర్ల రమేష్ పరిశీలించి ఇది రైతులకు ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొంటూ విద్యార్థిని అభినందించాడు. అలాగే ఈ ప్రాజెక్టుకు మార్గ నిర్దేశం చేసిన సైన్సు ఉపాధ్యాయుడు నాయిని భాస్కర్ రెడ్డిని కూడా ప్రత్యేకంగా ప్రసంశించారు. జూనియర్ విభాగం నుంచి ఎంఎ అయాన్ రూపొందించిన సేవ్ వాటర్ ప్రాజెక్టును కూడా న ం ద ర్శ న టు క ు ల ను ఆకట్టుకుంది నీటి సంరక్షణపై అవగాహన కల్పించేలా రూపొందించిన ఈ ప్రాజెక్టును మంచి స్పందన లభించింది .ఈ రాష్ట్రస్థాయి కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మాజీ మంత్రి షబ్బీర్ అలీ పార్లమెంట్ సభ్యులు సురేష్ సెట్కార్ తదితరులు ప్రముఖులు పాల్గొని విద్యార్థుల ప్రతిభను అభినందించారు.

# ఉప సర్పంచుల సమస్యల పరిష్కారమే లక్ష్యం

## నామిని విజేందర్




**వీణవంక, జనవరి 7 (ప్రజాజ్యోతి):** వీణవంక మండల ఉప సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా వల్భాపూర్ గ్రామ ఉప సర్పంచ్ నామిని విజేందర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో నామిని విజేందర్ మాట్లాడుతూ ఉప సర్పంచులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, ఫోరం బలోపేతానికి ప్రతి ఒక్కరి సహకారం అవసరమని అన్నారు. తన ఎన్నికకు సహకరించిన ఉప సర్పంచులు, సర్పంచులు, నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్, ఎండి సాహెబ్ హుస్సేన్, సర్పంచి అందే శ్రీమతి, జడల శ్రీకాంత్, అప్పల తిరుమల, ఉప సర్పంచులు ఉయ్యాల రాజు, మడ్డి మహేష్, గాజుల రవి, గొల్లపల్లి అనిల్, మాదాసి సంపత్, ఇల్లందకుంట దేవస్థానం ధర్మకర్త జున్నుతుల మధుకర్ రెడ్డి, మాజీ సింగిల్ విండో డైరెక్టర్ తిరుపతి రెడ్డి, రాసపెల్లి సంపత్, జగన్ రెడ్డి, వావిలాల సత్యనారాయణతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సుల్తానాబాద్‌లో పి ఆర్ టి యు టీఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ




**సుల్తానాబాద్ జనవరి 7 (ప్రజాజ్యోతి):** సుల్తానాబాద్ మండలంలోని మండల వనరుల కేంద్రంలో బుధవారం పి ఆర్ టి యు టీఎస్ క్యాలెండర్‌ను మండల విద్యాధికారి ఆరేపల్లి రాజయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల వృత్తి గౌరవ పరిరక్షణతో పాటు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాల అభివృద్ధికి ఉపాధ్యాయ సంఘాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని అన్నారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం, విద్యా రంగ సంస్కరణల్లో సంఘాల సహకారం అవసరమని పేర్కొన్నారు. భవిష్యత్‌లో కూడా విద్యా అభివృద్ధి లక్ష్యంగా సంఘాలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు టీఎస్ సుల్తానాబాద్ మండల అధ్యక్షులు వై. మహేశ్వర్, ప్రధాన కార్యదర్శి జి. కోటేశ్వర్ రావు, రాష్ట్ర కార్యదర్శి పి. రవీందర్, మండల అసోసియేట్ అధ్యక్షులు శివశరణం తదితర ఉపాధ్యాయ నాయకులు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించిన నిర్వాహకులను మండల విద్యాధికారి అభినందించారు.

# మీర్జం పేటలో సమ్మక్క సారలమ్మ జాతర పనులు ప్రారంభం

## సర్పంచ్ పోశాల శైలజ జాతర కమిటీ చైర్మన్ అశోక్

**కాల్వ శ్రీరాంపూర్ జనవరి 7 (ప్రజా జ్యోతి):** కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని మీర్జంపేట. గ్రామంలో గల. సమ్మక్క సారలమ్మ .జాతర పనులను జాతర కమిటీతో పాటు సర్పంచ్ పో చాల శైలజ. సదానందం లు కలిసి బుధవారం రోజున జాతర పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నాగార్జున రావు మాజీ ఎంపిటిసి గూడెం జనార్దన్ రెడ్డి ఉయ్యాల చంద్రయ్య బండ మల్లారెడ్డి ఉయ్యాల ఉయ్యాల రాజ సాబు.



# పల్లిమక్త పాఠశాలలో ఉపాధ్యాయులు నూతన పాలకవర్గానికి ఘన సన్మానం



**కొనరావుపేట: జనవరి.06(ప్రజా జ్యోతి):** కోనరావుపేట మండలం పల్లిమక్త పాఠశాలలో నూతనంగా ఎన్నికైన గ్రామపంచాయతీ పాలకవర్గానికి పాఠశాల ఉపాధ్యాయులు ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్, జిన్న అనూష అనిల్ కుమార్ ఉపసర్పంచ్, వాసంపెల్లి శ్రీనివాస్ వార్డు సభ్యులను, శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామాభివృద్ధిలో విద్య కీలక పాత్ర పోషిస్తుందని, పాఠశాలల అభివృద్ధికి తమ సహకారం ఎప్పుడూ ఉంటుందని ఉపాధ్యాయులు తెలిపారు. నూతన పాలకవర్గం మాట్లాడుతూ గ్రామంలో విద్యా ప్రమాణాల పెంపు, మౌలిక వసతుల కల్పన, పాఠశాలల సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తామని అలాగే విద్యార్థులకు మెరుగైన భవిష్యత్తు అందించడమే తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు జాగిరి కిరణ్ గౌడ్ మోకనపెల్లె

# వేములవాడ గుడి చెరువులో బోటింగ్ ఏర్పాటు కోసం నిధులు మంజూరు, ఫలించిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కృషి

**వేములవాడ, జనవరి, 7:(ప్రజాజ్యోతి.** కోటి నాలుపై లక్షలునిధులు మంజూరు చేస్తూ ఉత్తర్వులు విడుదల చేసిన రాష్ట్ర ప్రభుత్వం. అసెంబ్లీ లో మాట్లాడిన రెండు రోజుల్లోనే నిధులు మంజూరు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నపట్టణప్రజలు,భక్తులు,పర్యాటకులు. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ గుడి చెరువులో బోటింగ్ సౌకర్యం ఏర్పాటు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు రూ.1కోటి 40 లక్షల నిధులుమంజూరుచేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.వేములవాడకు వచ్చే భక్తులు, పర్యాటకులకు మరింత ఆహ్లాదకరమైన అనుభూతి కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గత కొంతకాలంగా ప్రభుత్వాన్ని పలు మార్లు కోరారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో కూడా ఈ అంశాన్ని ప్రత్యేకంగా ప్రస్తావిస్తూ గుడి చెరువులో బోటింగ్ సౌకర్యం ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.అదేవిధంగా రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ కూడా గుడి చెరువులో బోటింగ్ ఏర్పాటుకు సంబంధించిన ప్రతిపాదనలను ప్రభుత్వానికి పంపగా,రెండు రోజుల క్రితం అసెంబ్లీలో కూడా ఈ అంశాన్ని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రత్యేకంగా ప్రస్తావిస్తూ గుడి చెరువులో బోటింగ్ సౌకర్యం ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ ప్రతిపాదనలపై సానుకూలంగా స్పందించిన మంత్రివర్యులు జూపల్లి కృష్ణ రావు త్వరలోనే బోటింగ్ సౌకర్యం ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.ఆ హామీకి అనుగుణంగానే మంగళవారం (. 10/ 07/01/2026)గుడి చెరువులో బోటింగ్ సౌకర్యం ఏర్పాటు కోసం రూ.1.40 కోట్ల నిధులు మంజూరు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి జయేష్ రంజాన్ అధికారిక ఉత్తర్వులు విడుదల చేసారు..ఈ నిర్ణయంతో వేములవాడ పట్టణ ప్రజలు, ఆలయానికి వచ్చే భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. బోటింగ్ ఏర్పాటు ద్వారా పర్యాటక ఆకర్షణ పెరగడంతో పాటు స్థానికంగా ఉపాధి అవకాశాలు కూడా మెరుగుపడతాయని వారు అభిప్రాయపడుతున్నారు.వేములవాడ పట్టణంలో ఒక వైపు 150 కోట్లతో రాజన్న ఆలయ అభివృద్ధి విస్తరణ,47 కోట్లతో రోడ్డు వెడల్పు పనులు శరవేగంగా జరుగుతున్న నేపథ్యంలో నేడు బోటింగ్ ఏర్పాటు కోసం ప్రభుత్వం 1 కోటి 40 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేయడంతో వేములవాడ పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చెందుతుందని పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.. కాగా అసెంబ్లీ లో రాజన్న ఆలయ గుడి చెరువులో బోటింగ్ ఏర్పాటు చేయాలని కోరిన రెండు రోజుల్లోనే 1 కోటి 40 లక్షల నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి జూపల్లి కృష్ణ రావులకు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు. వేములవాడ అభివృద్ధికి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని విప్ పేర్కొన్నారు.

# విద్యార్థులకు అల్పాహారం ఏర్పాటుకు చేయూత

**వార్డు మెంబర్ జిల్లాల కాంతారాజు**



**ధర్మారం,జనవరి 7(ప్రజా జ్యోతి న్యూస్):** ధర్మారం మండలం పత్తిపాక ఉన్నత పాఠశాలలో 30 మంది పదవ తరగతి విద్యార్థులు వార్షిక పరీక్షలకు ప్రిపేర్ అవుతున్నారు.సాయంత్రం పాఠశాలలో విద్యార్థులు ట్యూషన్ లో చదువుకుంటున్నారు. విద్యార్థులకు సాయంత్రం స్నాక్స్,అల్పాహారం కొరకు వార్డ్ సభ్యులు జిల్లాల కాంతారాజు చేయూతనందించారు. విద్యార్థులు వార్షిక పరీక్షలు రాసే వరకు పదిహేను వేల రూపాయల విరాళంతో అల్పాహారాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. విద్యార్థులకు బుధవారం రోజున వార్డు మెంబర్ స్వయంగా అల్పాహారాన్ని వడ్డించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఖండేరావు పరీక్షిత్ నరేందర్ రావు మాట్లాడుతూ విద్యార్థులకు అల్పాహారం నిమిత్తం విరాళాన్ని అందించటం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ దాతలను అభినందించారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ రిసోర్స్ పర్సన్ ఎదుల్ల.ప్రేమ్ సాగర్,ఉపాధ్యాయులు సరిత, విఠల్,కృష్ణమోహనమూర్తి,ప్రేమ్ సాగర్,మల్లిక,శారద,ప్రసాద్, సుజాత,శేఖర్,గౌతమ్ వార్డు మెంబర్ రెషవేణి మహేష్, విద్యార్థులు,తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# మనస్తాపంతో యువకుని ఆత్మహత్య



**జమ్మికుంట, జనవరి07 ( ప్రజాజ్యోతి):** మనస్తాపంతో ఆత్మహత్యకు పాల్పడిన ఘటన ఇల్లందకుంట మండలంలో చోటుచేసుకుంది. ఎస్ఐ క్రాంతికుమార్ ప్రకారం.. లక్ష్మాజీపల్లికి చెందిన వేమ రాజు (36) కొద్దికాలంగా మద్యానికి బానిసయ్యాడు. దీంతో భార్య పుట్టింటికి వెళ్లి తిరిగి రాకపోవడంతో తీవ్ర మనోవేదనకు గురయ్యాడు. జనవరి 2న గడ్డి మందు తాగగా, గమనించిన బంధువులు వరంగల్ ఎంజీఎం కు తరలించారు. చికిత్స పొందుతూ ఈ రోజు ఉదయం మృతి చెందినట్లు తల్లి విమల పిర్యాదు చేయగ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# గొర్రెలకు నట్టల నివారణ మందులు పంపిణీ



**ధర్మారం,జనవరి 7(ప్రజా జ్యోతి న్యూస్):** మండలంలోని పత్తిపాక గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో మేకలకు గొర్రెలకు నట్టల నివారణ మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ మందాల శ్రావణి హరీష్ హాజరై గొర్రెలకు నట్టల నివారణ మందులు వేశారు. అనంతరం సర్పంచ్ శ్రావణి మాట్లాడుతూ గ్రామంలోని గొర్రెల కాపరులు గొర్రెలు అనారోగ్యం బారిన పడకుండా ముందస్తుగా నట్టల నివారణ మందులు వేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పశువైద్యాధికారి డాక్టర్ అనిల్ కుమార్,వార్డు సభ్యులు రేషవేణి మహేష్,జోగుల లక్ష్మ కొమురయ్య,మల్లయ్య, గొర్రెల కాపలాదారులు పాల్గొన్నారు.

# ఇటుక బట్టీల కార్మికుల పిల్లలకు చేయూత

**విద్య సామాగ్రిని అందించిన యజమాని బి.మోహన్ రెడ్డి**

**ధర్మారం,జనవరి 7(ప్రజా జ్యోతి న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బడి బయట పిల్లల సర్వేలో భాగంగా పత్తిపాక ప్రాథమిక పాఠశాల ఆధ్వర్యంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, క్లస్టర్ రిసోర్స్ పర్సన్ లు గ్రామంలో ఇటుక బట్టీలలో ఒరిస్సా రాష్ట్రం నుండి వచ్చి పనిచేస్తున్న కార్మికుల పిల్లలు ఏడుగురిని గుర్తించడం జరిగింది.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరేందర్ రావు సమక్షంలో ఏడుగురు విద్యార్థులకు ప్రాథమిక పాఠశాలలో ప్రవేశం కల్పించారు.ఇటుక బట్టీల యజమాని బద్దం మోహన్ రెడ్డి మూడు వేలు రూపాయల విలువగల నోటు పుస్తకాలు,పెన్నులు,విద్య సామాగ్రి విద్యార్థులకు అందించారు.విద్యార్థులకు ప్రభుత్వ యూనిఫామ్ లు అందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నూతి మల్లన్న,క్లస్టర్ రిసోర్స్ పర్సన్ ఎదుల్ల ప్రేమ్ సాగర్,ఉపాధ్యాయులు శ్రీలత, శారద,సునిల్,అరుణశ్రీ పాఠశాల సిబ్బంది మక్తుమ్ బీ, అంజలి తదితరులు పాల్గొన్నారు.



# అయిల్ పామ్‌తో అధిక ఆదాయం



**కొడిమ్యాల,జనవరి 07,(ప్రజాజ్యోతి):** అయిల్ పామ్ ను సాగు చేయడం ద్వారా రైతులు అధిక ఆదాయం పొందవచ్చని జిల్లా సహకార అధికారి మనోజ్ కుమార్ పేర్కొన్నారు.బుధవారం మండల కేంద్రంలోని రైతువేదికలో ఆయిల్ పామ్ సాగుపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయిల్ పామ్ సాగు ద్వారా రైతులకు మంచి ఆదాయం వస్తుందని,అంతే కాకుండా వంట నూనెల దిగుమతి తగ్గి తద్వారా విదేశీ మారక ద్రవ్యం ఆదా అవుతుందని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం ఆయిల్ పామ్ సాగుకు సబ్సిడీ అందజేస్తుందని తెలిపారు.పండిన పంటను కొనుగోలు చేసేందుకు కూడా ప్రభుత్వం చట్టం చేసిందన్నారు.మండల రైతులు ఆయిల్ పామ్ సాగు చేసేందుకు ముందుకు రావాలని కోరారు.జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్ మాట్లాడుతూ జిల్లాలో అత్యధిక విస్తీర్ణం ఆయిల్ పామ్ సాగుకు విస్తృత అవకాశాలు ఉన్నాయని తెలిపారు.ఆయిల్ పామ్ సాగు ద్వారా రైతులకు ఎంతో మేలు జరుగుతుందన్నారు.జిల్లా ఉద్యానవనశాఖ అధికారి శ్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ ఆయిల్ పామ్ సాగుకు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఆయిల్ పామ్ సాగుపై ఉద్యానవన శాఖ,వ్యవసాయ శాఖ,సహకార శాఖలు సమన్వయంతో పని చేస్తున్నట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్యాక్స్ పర్సన్ ఇన్చార్జ్,అసిస్టెంట్ రిజిస్ట్రార్ మల్లేశం,మండల వ్యవసాయాధికారి జ్యోతి,కొడిమ్యాల ప్యాక్స్ కార్యదర్శి గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## తల్లితండ్రులను కోల్పోయి అనాధలైన చిన్నారులకు అండగా అనంతారం గ్రామ క్రేజీ బాయ్స్ యూత్



**జగిత్యాల :** కన్న పిల్లలను కంటికి రెప్పలా కాపాడాల్సిన తల్లిదండ్రులే ఒక్కొక్కరుగా దూరమవుమైపోయారు. జగిత్యాల రూరల్ మండలం కల్లెడ గ్రామంలో ఈ మధ్య చోటుచేసుకున్న ఘటన అభం శుభం తెలియని ముగ్గురు పిల్లలు అనాథలు కాగా వారికి మేము అండగా ఉంటాం అని జగిత్యాల రూరల్ మండలం అనంతారం గ్రామ గ్రామ క్రేజీ బాయ్స్ యూత్ యువకులు ముందుకొచ్చారు. వారికి ప్రస్తుతం తినడానికి 40 కేజీల బియ్యం, 8000 రూపాయలు బ్యాంకు లో ఫిక్స్ డిపాజిట్ చేస్తామని తెలిపారు. కల్లెడ గ్రామ నాయకులు మాజీ ఎంపీటీసీ పరశురామ్ పిల్లలకు మూడు రోజుల వరకు బ్యాంకు ఖాతాలు ఓపెన్ చేస్తానని హామీ ఇచ్చారని అనంతారం గ్రామ క్రేజీ బాయ్స్ యూత్ అధ్యక్షుడు సుభాన్ తెలిపారు. ఇకముందు కూడా అనాథలైన ఆ పిల్లలకు తమ వంతు సహకారం అందిస్తామని అనంతారం గ్రామ క్రేజీ బాయ్స్ యూత్ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అనంతారం గ్రామ క్రేజీ బాయ్స్ యూత్ సభ్యులు కల్లెడ మాజీ ఎంపీటీసీ పరశురామ్, నవీన్, వంశీ, శ్రీనివాస్, రాకేష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఐదేళ్ల విజయవంతమైన ప్రయాణం పూర్తి చేసిన లిటిల్ స్టార్ హాస్పిటల్

**ఆరవ వసంతంలోకి వినాయక లిటిల్ స్టార్ పిల్లల హాస్పిటల్**

**బాలల ఆరోగ్యానికి భరోసా వినాయక లిటిల్ స్టార్ సేవలు**




**కోరుట్ల, జనవరి 07 ప్రజాజ్యోతిః** కోరుట్ల పట్టణంలో వైద్య సేవలకు విశ్వసనీయ చిరునామాగా నిలిచిన వినాయక లిటిల్ స్టార్ పిల్లల హాస్పిటల్ ఐదు సంవత్సరాలు విజయవంతంగా పూర్తి చేసుకుని, గురువారం ఆరవ వసంతంలోకి అడుగుపెట్టింది. ఈ శు భసందర్భంగా కోరుట్ల పరిసర గ్రామాల ప్రజలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు హాస్పిటల్ నిర్వాహకులు హృదయపూర్వక శుభాభినందనలు తెలిపారు.పిల్లల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా నిరంతర సేవలందిస్తూ, ఆధునిక వైద్య సదుపాయాలతో తక్కువ కాలంలోనే ప్రజల మన్ననలు పొందిన ఈ హాస్పిటల్, వేలాది మంది శిశు పిల్లల ప్రాణాలను కాపాడడంలో కీలక పాత్ర పోషించింది.వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని జనవరి 8వ తేదీన ఉదయం 10:00 గంటల నుండి సాయంత్రం 4:00 గంటల వరకు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నారు. ఈ శిబిరంలో శిశువులు, చిన్నారులకు సంబంధించిన వివిధ ఆరోగ్య సమస్యలపై ఉచిత వైద్య పరీక్షలు, సలహాలు అందించనున్నట్లు తెలిపారు.

## వేములవాడ లో సంచార జాతుల సమ్మేళనం



**వేములవాడ జనవరి, 7: ప్రజాజ్యోతి.** సామాజిక సమరసతా వేదిక ఆధ్వర్యంలో వేములవాడ పద్మావతి కల్యాణ మండపంలో వేములవాడ లోని 12 సంచార జాతి కులాల కుటుంబాల సమ్మేళనంలో జరుగగా, ఆ సభలో అఖిల భారత సమరసతా కళా విభాగం కన్వీనర్ మాట్లాడుతూ, దేశంలో అత్యంత నిరుపేదలు,రాజ్యాంగ ఫలాలు అందకుండా నిర్లక్ష్యం చేయబడిన ఈ సంచార జాతి కులాల పట్ల తరతరాలుగా వివక్షతకొనసాగుతున్నదని,అందువల్ల తెలంగాణాలో సంచార జాతి ప్రజల మధ్య సమరసాతా వేదిక సర్వే నిర్వహించి వారి సమస్యలు ప్రభుత్వానికి నివేదిస్తుందని చెప్పారు. సంచారా జాతి పిల్లలకు హైదరాబాద్ లో ఉచిత విద్య అందిస్తున్నామని వారు చెప్పారు. రాష్ట్ర వైద్యుల సంఘం కార్యదర్శి డా సురేంద్ర బాబు మాట్లాడుతూ పిల్లల్ని చదివించాలని, బిక్షటన మానెయ్యాలని,స్వాభిమానంగా బ్రతకాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో 14 సంచార జాతర కులాలకు సంబంధించిన వారు ఉన్నాయి సంచార జాతర కుటుంబాలకి 200 కుటుంబాలు చలికాలంనుండిరక్షంచుకోవడానికి 200 దుప్పట్లు పంపిణీ చేయడం జరిగింది . ఈ సందర్భంగా సామాజిక సమరసత వేదిక రాష్ట్ర కన్వీనర్ అప్పల ప్రసాద్ మాట్లాడుతూ చదువుకున్నప్పుడే సంచార జాతర కుటుంబాల్లో సరియైన జీవనవికాసంపెంపొందించుకుంటారని చెప్పడం జరిగింది సంచార జాతులకు నిజమైన రిజర్వేషన్లు ప్రతీక ఆర్థిక బడ్జెట్ రాష్ట్రం కేటాయించాలని వారు చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో డాక్టర్ సురేందబాబు,కొల్లూరిరామారావు బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుమ్మరి శంకర్ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు సంటి మహేష్ రాష్ట్ర నాయకులు గోపు బాలరాజు, సంతోష్ కుమార్ సామాజిక సమరసత కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో అక్షరాబ్యాసం,అన్నప్రాసన

**- అంగన్వాడీ శాశ్వత భవనానికి కృషి**

**- సర్పంచ్ నెరేళ్ల మహేష్**

**కొడిమ్యాల,జనవరి 07,(ప్రజాజ్యోతి):** మండలంలోని రామకిష్టాపూర్లో బుధవారం అంగన్వాడీ కేంద్రం-2లో టీచర్ ఎలగుర్తి వినోద ఆధ్వర్యంలో సర్పంచ్ నెరేళ్ళ మహేష్ చేతులమీదుగా పిల్లలకు అన్నప్రాసన,అక్షరాబ్యాస కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా నూతన సర్పంచ్ ను శాలువతో సత్కరించారు.ఆయన మాట్లాడుతూ సర్పంచ్ మహేష్ అద్దె గృహంలో నిర్వహిస్తున్న అంగన్వాడీ కేంద్రానికి తొందర్లోనే భూసేకరణ చేపట్టి శాశ్వత భవన నిర్మాణానికి కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బోనగాని మల్లేష్ యాదవ్,వార్డు సభ్యులు,సిహెచ్ఓ హారిక,ఏఎన్ఎం సంయుక్త,తల్లిదండ్రులు,పిల్లలు తదితరులు పాల్గొన్నారు.



# ముసాయిదా ఓటర్ల జాబితాలో భారీ లోపాలు

## - తక్షణ సవరణ కోరిన మిర్జా ముక్రం బైగ్

**కోరుట్ల,జనవరి 07 ప్రజాజ్యోతి:**
కోరుట్ల పట్టణ మున్సిపల్ అధికారులు ఇటీవల విడుదల చేసిన ముసాయిదా ఓటర్ల జాబితాలో అనేక లోపాలు ఉన్నాయని, వాటిని వెంటనే సవరించాలని కోరుట్ల డెవలప్మెంట్ ఫోరం ఉపాధ్యక్షులు మిర్జా ముక్రం బైగ్ డిమాండ్ చేశారు.15వ వార్డు మరియు ఇతర వార్డులలో ముసాయిదా ఓటర్ల జాబితాలో గత పదిహేను నుంచి ఇరవై సంవత్సరాలుగా తమ వార్డులో నివసించని వ్యక్తుల పేర్లు చేర్చబడినట్లు ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా, ఇతర వార్డులకు చెందిన సుమారు 100 నుంచి 150 మంది ఓటర్ల పేర్లు కూడా 15వ వార్డు ఓటర్ల జాబితాలో ప్రచురితమయ్యాయని తెలిపారు.ఈ లోపాలను వెంటనే సరిదిద్దాలని కోరుతూ బుధవారం రోజున మున్సిపల్ కమిషనర్ రవీంధర్, ఆర్డీవో, ఎమ్మార్వోలకు సంబంధిత అధికారులను



ముసాయిదా ఓటర్ల జాబితాను పునఃపరిశీలించి, న్యాయసమ్మతంగా సవరించాలని ఆయన అధికారులను కోరారు.

# తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ వారి ఆధ్వర్యంలో విద్యార్థులకు నైపుణ్యాల పైన శిక్షణ

**జగిత్యాల టౌన్, జనవరి 07, ప్రజాజ్యోతి:**
జగిత్యాల పట్టణంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల (స్వయంప్రతిపత్తి) జగిత్యాల నందు 2026 జనవరి 07 బుధవారం రోజున తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (టాస్క్) వారి ఆధ్వర్యంలో ఇరవై ఒక శతాబ్దపు నైపుణ్యాల పైన ట్రైనింగ్ ప్రారంభించారు.మూడు రోజుల పాటు ఈ ట్రైనింగ్ కొనసాగుతుంది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ట్రైనర్ కుంటాల శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులకు కమ్యూనికేషన్ స్కిల్స్, క్రిటికల్ థింకింగ్, క్రియేటివ్ స్కిల్స్, ప్రాబ్లం సాల్వింగ్ స్కిల్స్, టైం మేనేజ్మెంట్ స్కిల్స్ పై ట్రైనింగ్ తో కార్పొరేట్ ఉద్యోగాలకు సన్నద్ధం చేయడం జరుగుతుందని తెలిపారు.కళాశాల తెలంగాణ స్కిల్ అండ్ నాలెడ్జ్ సెంటర్ (టాస్క్) కోఆర్డినేటర్ జి.నీరజ మాట్లాడుతూ విద్యార్థులు తమ నైపుణ్యాలను మెరుగుపరచుకోవడానికి ఈ కార్యక్రమంలో శ్రద్ధతో పాల్గొని మేలు పొందాలని, నైపుణ్యాల యుగంలో విద్యార్థులు మనగలగాలంటే సాఫ్ట్ స్కిల్స్ పై గట్టి పట్టు ఉండాలని తెలిపారు.ఇంచార్జ్ ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్రయ్యా మాట్లాడుతూ ప్రస్తుత ప్రపంచంలో టెక్నాలజీ ఎంతో వేగంగా




అభివృద్ధి చెందుతుంది అట్టి వేగాన్ని అందుకోకపోతే జీవితంలో వెనుకబడిపోతాము కాబట్టి దానిపై పట్టు సాధించడానికి ప్రతి విద్యార్థి స్కిల్స్ ను మెరుగు పరుచుకోవడానికి సమయాన్ని కేటాయించాలని కోరారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ స్కిల్ అండ్ నాలెడ్జ్ సెంటర్ మెంటార్ జి .తిరుపతి. స్టాఫ్ క్లబ్ సెక్రటరీ డాక్టర్ సంగీత రాణి, రహీం , డాక్టర్ వరప్రసాద్,డాక్టర్ వాసవి రామచంద్రం, డాక్టర్ శ్రీలత మల్లికార్జున,డాక్టర్ జమున, సత్యం, కళాశాల సిబ్బంది విద్యార్థినులు పాల్గొన్నారు.

# 69 వ ఎస్ జి ఎఫ్ రాష్ట్ర స్థాయి యూ -17 హాకీ పోటీలకు జ్యోతి స్కూల్ విద్యార్థులు

**జగిత్యాల టౌన్, జనవరి 07,ప్రజాజ్యోతి:**
జగిత్యాల పట్టణంలోని జ్యోతి హైస్కూల్ ఐఐటీ అకాడమీ చెందిన మేన్నేని సహస్ర 9వ తరగతి, కర్నె శ్రీనిధి 10వ తరగతి 2025 నవంబర్ 3 వ తేదీన హుజురాబాద్ లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగిన ఎస్ జి ఎఫ్ జోనల్ స్థాయి హాకీ పోటీలలో ప్రతిభ కనబరిచి 2026 జనవరి 08 నుండి 10వ తేదీలలో వనపర్తి లోని జిల్లా పరిషత్ హై స్కూల్ ( బాయ్స్) వనపర్తి హాకీ గ్రౌండ్ లో జరిగే 69 వ రాష్ట్ర స్థాయి ఎస్ జి ఎఫ్ హాకీ పోటీలకు ఎంపిక అయ్యారు.ఈ సందర్భంగా పాఠశాల లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ బియ్యాల హరి చరణ్ రావు విద్యార్థిలను అభినందించి రాష్ట్ర స్థాయి లో ఉత్తమ ప్రతిభ కనబరిచాలని ఆకాంక్షంచారు.ఈ కార్యక్రమంలో




పాఠశాల డైరెక్టర్స్ బియ్యాల హరి చరణ్ రావు, శ్రీధర్ రావు, మౌనిక రావు, అజిత, ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ కు పిఆర్టియు టీఎస్ నూతన డైరీ అందజేత

**జగిత్యాల టౌన్,జనవరి 07,ప్రజాజ్యోతి:**
2026 సంవత్సరం పి ఆర్ టి యు టి ఎస్ డైరీని జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ కు, జిల్లా అడిషనల్ కలెక్టర్ బిఎస్ లత, జిల్లా విద్యాధికారి రాము, జిల్లా కోశాధికారి సోఫియా డిసిఇబి కార్యదర్శి మురళీ మనోహర్ చారి లకు అందజేసిన పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయిని పెల్లి ఆనంద్ రావు, యాల్ల అమర్నాథ్ రెడ్డి. ఈ కార్యక్రమంలో



రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు జమున గోవర్ధన్ ప్రసాద్ శ్రీనివాసరెడ్డి జిల్లా అసోసియేట్ అధ్యక్షులు మల్లారెడ్డి వేణుగోపాలరావు రాష్ట్ర కార్యదర్శులు చందన ప్రభాకర్ అనూజ జిల్లా బాధ్యులు శ్రీదేవి మండల బాధ్యులు విద్యాదేవి పద్మ విజయ్ హరీష్ డివి చారి తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్లలో గంజాయి అక్రమ రవాణా

## ఇద్దరు యువకుల అరెస్ట్

**కోరుట్ల, జనవరి 07 ప్రజాజ్యోతి:**
కోరుట్ల పట్టణంలో గంజాయి అక్రమ రవాణా చేస్తూ యువతను మత్తు పదార్థాలకు బానిసలుగా మారుస్తున్న ఇద్దరు యువకులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కోరుట్ల ఎస్సై ఎం. చిరంజీవి తెలిపిన వివరాల ప్రకారం మాదాపూర్ కాలనీకి చెందిన బిల్లికర్ దేవిశ్రీప్రసాద్ (19) మరియు భీముని దుబ్బకు చెందిన ఏనుగుల రాజేష్ (20) చెడు వ్యసనాలకు అలవాటు పడి, గత రెండు నెలలుగా గంజాయిని అక్రమంగా కొనుగోలు చేసి కోరుట్ల మండల, పట్టణ యువతకు అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు పోలీసుల విచారణలో తేలింది.ఈ క్రమంలో జగిత్యాలకి చెందిన ఒక గుర్తుతెలియని వ్యక్తి వద్ద నుంచి 50 గ్రాముల గంజాయిని తీసుకొని, బజాజ్ డిస్కవరీ బైక్పై పెట్టుకుని అమ్మకాలకు మాదాపూర్ కాలనీ వైపు వెళ్తుండగా, నమ్మదగిన సమాచారం మేరకు కోరుట్ల శివారులోని మాదాపూర్ క్రాస్‌రోడ్డు వద్ద ఎస్సై ఎం. చిరంజీవి మరియు పోలీసు సిబ్బంది వారిని ఆపి తనిఖీలు నిర్వహించారు. తనిఖీల్లో వారి వద్ద నుంచి 50 గ్రాముల గంజాయి, ఒక బజాజ్ డిస్కవరీ ద్విచక్ర వాహనం మరియు రెండు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం ఇద్దరినీ అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.ఈ సందర్భంగా కోరుట్ల ఎస్సై ఎం. చిరంజీవి మాట్లాడుతూ, యువత మత్తు పదార్థాలకు బానిసలై తమ భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని సూచించారు. ఇప్పటికే మత్తు పదార్థాలపై అనేక కేసులు నమోదు చేసినట్లు పేర్కొన్న ఆయన, ఇలాంటి అక్రమ కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# మంత్రులను కలిసిన జువ్వాడి కృష్ణారావు



**కోరుట్ల,జనవరి 07 ప్రజాజ్యోతి:**
రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు ఈరోజు హైదరాబాద్‌లోని మంత్రుల నివాస భవనాల సముదాయంలో తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల శ్రీధర్ బాబు, రాష్ట్ర రవాణా, బీసీ సంక్షమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌లను కలిశారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన ఆయన, కోరుట్ల నియోజకవర్గంలోని పలు సమస్యలను మంత్రుల దృష్టికి తీస్తుళ్లారు. ఈ సమస్యల పరిష్కారానికి ఇరువురు మంత్రులు సానుకూలంగా స్పందించినట్లు జువ్వాడి కృష్ణారావు తెలిపారు.

# పారిశుద్ధ్యం, అభివృద్ధికి ప్రాధాన్యం

## సర్పంచ్ ,ఆవుల మమత తిరుపతి



**ఎండపల్లిజనవరి7,(ప్రజాజ్యోతి):**మండలంలోనిఉండేడగ్రామంలోపారిశధ్యాన్నిమెరుగుపరచడం,మౌలిక వసతుల కల్పన.అభివృద్ధి ప్రాధాన్యంగా ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తాం.గ్రామ పంచాయతీ,పారిశుద్ధ, సిబ్బందిని సమన్వయం చేస్తూ ప్రజలందరి సహకారంతో ఉండేడ ను సుందరంగా తీర్చిదిద్దడమే లక్ష్యం అని సర్పంచ్ ఆవుల మమత తిరుపతి తెలిపారు, గ్రామంలోని ,అన్ని వార్డులను పర్యటిస్తూ, డ్రైనేజీలు,గ్రామంలోని రహదారులకు ఇరువైపులా, పరిశుభ్రమైన వాతావరణం కల్పిస్తూ, డ్రైనేజీలు శుభ్రం చేపిస్తున్నామని,,క్షత్రస్థాయిలో సమస్యలను గుర్తించి దశలవారీగా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.